


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 75 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా సోమవారం 26 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 75 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST MON 26 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



## తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదు

- భాషా అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం స్టాలిన్ నివాళి
- తమిళనాడులో హిందీకి ఎప్పటికీ స్థానం లేదని స్పష్టీకరణ
- హిందీ రుద్దడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని మరోసారి ఉద్ఘాటన
- అమరవీరులకు నివాళులర్పించిన పళనిస్వామి, విజయ్

- మిగతా 2లో...



# ఏర్పాట్లు ఘనం.. ఫలితం శూన్యం



- సామాన్య భక్తులు సౌకర్యాలు కంటే - విఐపి సేవలలో తరించిన జిల్లా అధికారులు
- ప్రచారం ఒకటి.. ఆచరణ మరొకటి
- గంటల తరబడి కదలని క్యూ లైన్లు
- టిక్కెట్లు ఉన్నా దర్శనం దూరం
- వీఐపీ సేవలకే జిల్లా అధికారుల మక్కువ
- చిన్నారులు, వృద్ధులకు తప్పని అవస్థలు
- భక్తుల ఆగ్రహంతో ఉద్రిక్తత
- పోలీసుదేవస్థాన అధికారుల సమన్వయ లోపం
- రథసప్తమి ఘనతను మసకబార్చిన వ్యవస్థలు

**రాష్ట్ర పండుగగా ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహించిన అరసవెల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి ఉత్సవాలు చివరికి సామాన్య భక్తులకు శ్రమలు, అవస్థలే మిగిల్చాయి. 'సాధారణ భక్తులకే ప్రాధాన్యం' అంటూ ప్రచారం చేసిన జిల్లా యంత్రాంగం, వీఐపీ సేవలకే మొగ్గుచూపడంతో గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడి భక్తులు తీవ్ర అసహనానికి లోనయ్యారు. ఏర్పాట్లు ఘనంగా కనిపించినా, ఫలితం మాత్రం శూన్యంగానే మిగిలిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం/అరసవిల్లి జనవరి 25 :**

కలియుగ ప్రత్యక్ష దైవం అరసవెల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి ఉత్సవాలు భక్తులకు కష్టాలనే మిగిల్చింది. రథసప్తమి ఉత్సవాలు ఐదురోజులు రాష్ట్ర పండుగుగా ఘనంగా నిర్వహించి, ఉత్సవాలకు సంస్కృత కార్యాక్రమాలతో పాటు వినోద కార్యక్రమాలు ఘనంగా జిల్లా అధికారులు పాలకులు నిర్వహించారు. అంతే కాకుండా రథసప్తమి రోజు స్వామివారి దర్శనానికి వచ్చే సాదారణ భక్తులకు మొదటి ప్రాదాన్యత అని జోరుగా ప్రచారం చేసారు. దీంతో భక్తులు దర్శనాలు సాఫీగా అవుతాయని స్వామివారి దర్శనానికి బారీగా తరలి వచ్చారు. అయితే దర్శనానికి వచ్చిన భక్తులకు అరసవల్లిలో చుక్కలు కనిపించాయి. గంటల తరబడి క్యూ లైన్లలో పడిగాపులు పడాల్సి వచ్చింది. అంతేకాకుండా క్యూలైన్లు గంటల కోలది కదలకపోవడంతో అరసవల్లిలో రథసప్తమి వేళ ఉద్రిక్తత చోటుచేసుకుని భక్తుల ఆగ్రహం జ్వాలలు చెలరేగాయి. టిక్కెట్లు ఉన్నా క్యూ లైన్‌లోకి అనుమతి నిరాకరణ చెయ్యడంతో పాటు ఆలయ అధికారులు సాదారణ భక్తులకు కంటే వీఐపీ సేవలకే ప్రాదాన్యత నివ్వడంతో భక్తులు మండిపడ్డారు. జిల్లా అధికారులు, నాయుకులు గత కొన్ని రోజులుగా ప్రచారంలో సామాన్య భక్తులకే ప్రాదాన్యత అన్న ప్రచారం గాలీ మాటలు గానే మిగిలాయాన్నమాట సర్వత్రా వినిపిస్తోంది. సామాన్య భక్తులను కనీసం పట్టించుకునే దాకాలు ఎక్కడా కనబడలేదు. దీంతో భక్తులు తీవ్రంగా అధికారులు తీరుపై మండిపడ్డారు. అంతేకాక చిన్నారులు, వృద్ధులు క్యూలైన్లలో తీవ్ర అవస్థలు పడినప్పటికీ తమని పట్టించుకునే వారు లేరంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్ర పండగగా ఐదు రోజులుగా జిల్లా అధికారులు, పాలకులు చేసిన హడావుడి కాస్తా వారి హంగులకే తప్పా సామాన్య భక్తులకు సత్వర దర్శనం కల్పించడంలో జిల్లా యంత్రాంగం పూర్తి వైఫల్యం చెందింది. ఇటు పోలీస్ అటు దేవస్థాన అధికారుల సమన్వయ లోపమే గందరగోళానికి ప్రదాన కారణంగా మారిందని ప్రతీనోట వినిపిస్తోంది. జిల్లా అధికారులు తీరుతో ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. దీంతో ప్రచారంలో చూపిన రథసప్తమి ఘనత మసకబార్చి భక్తులకు అవ్యవస్థలు మిగిల్చాయని సర్వత్రా వినబడుతుంది.





## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం..

### ఏపీకి నిధులు రాబట్టాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

- పార్లమెంటు బడ్జెట్ సమావేశాలపై టీడీపీ ఎంపీలతో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అత్యధిక నిధులు రాబట్టాలని ఎంపీలకు స్పష్టమైన ఆదేశం
- అమరావతికి రెండో విడత నిధులు, పోలవరం పూర్తికి సహకారం కోరాలని సూచన
- విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పిలుపు

- మిగతా 2లో...



## బంకర్ లో దాక్కున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ!

- అమెరికా దాడి చేస్తుందనే భయంతో ఖమేనీ రక్షణకు అధికారుల ఏర్పాట్లు
- టెహ్రాన్ లోని గుర్తుతెలియని ప్రాంతంలో ఉన్న బంకర్ లోకి తరలింపు
- బంకర్ నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలను కలిపేలా ఏర్పాట్లు ఉన్నట్లు సమచారం

పెన్ పవర్ డెస్క్:ఇరాన్ ను యుద్ధ మేఘాలు కమ్ముకుంటు న్నాయి. అమెరికా సైనిక బలగా లు ఇరాన్ వైపు కదులుతున్నట్లు వార్తలు వెలువడుతు న్నాయి. అగ్రరాజ్యం

- మిగతా 2లో...

## సిక్కు తలపాగా ధరించిన పవన్ కల్యాణ్..

- మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్‌తో కలిసి నాందేడ్ గురుద్వారాను సందర్శించిన పవన్ కల్యాణ్
- గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు, చాదర్ సమర్పణ
- పవన్ కల్యాణ్‌ను ఘనంగా సత్కరించిన గురుద్వారా కమిటీ
- గురు తేగ్ బహదూర్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి
- ఆయన త్యాగం తరతరాలకు స్ఫూర్తినిస్తుందన్న పవన్ కల్యాణ్



- మిగతా 2లో...

## 'మన్ కీ బాత్' లో అనంతపురం గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీ

- మన్ కీ బాత్ లో అనంతపురం ప్రజల జల సంరక్షణ కృషిని ప్రశంసించిన మోదీ
- 10కి పైగా జలాశయాల పునరుద్ధరణ, 7 వేల మొక్కలు నాటారని అభినందన
- దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని కితాబు




పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నప్పటికీ, అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జల సంరక్షణలో చూపిస్తున్న చొరవ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కరవుకు చిరునామాగా మారిన ప్రాంతంలో సామూహిక కృషితో మార్పు తీసుకువస్తూ

- మిగతా 2లో...

## ప్రభుత్వ జీతం నాకు వద్దు.. ఒక్క రూపాయి కూడా తీసుకోను

### మంతెన సంచలన నిర్ణయం

- ఏపీ ప్రభుత్వ యోగా, నేచురోపతి సలహాదారుగా నియమితులైన మంతెన
- క్యాబినెట్ హోదా ఉన్నా జీతం, సౌకర్యాలు తీసుకోబోనని ప్రకటన
- సీఎం చంద్రబాబు ముందు కఠిన నిబంధనలు పెట్టిన మంతెన సత్యనారాయణ రాజు
- ప్రభుత్వ ధనం ప్రజలదని, దాన్ని స్వీకరించనని స్పష్టీకరణ
- నిస్వార్థ సేవ చేయాలన్న మంతెన నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు

- మిగతా 2లో...





## ఎవరికీ తలవంచం

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం (టీవీకే) ఒంటరిగానే విజయం సాధిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ పేర్కొన్నారు. మరికొద్ది నెలల్లో జరిగేది ఎన్నికల పోరు కాదని.. ప్రజాస్వామ్య యుద్ధమన్నారు. మహాబలిపురంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

- మిగతా 2లో...

## జగన్‌కు ఆ అర్హతే లేదు

### మంత్రి నిమ్మల ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్: రాజకీయాల్లో పార్టీని నడిపే అర్హత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. జగన్ పాదయాత్రపై ఆయన స్పందించారు. జగన్ పాదయాత్ర చేస్తోంది జనం కోసం



- మిగతా 2లో...




## సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'...

### మొత్తం 113 మంది 'పద్మశ్రీ'అవార్డులు

- కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి పద్మ పురస్కారాల ప్రకటన
- వివిధ రంగాలకు చెందిన 113 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు
- తెలుగు రాష్ట్రాల నుంచి మురళీ మోహన్, దీపికా రెడ్డి, గద్దె రాజేంద్ర ప్రసాద్‌లకు పురస్కారం
- మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామారెడ్డి మామిడిలకు గౌరవం
- క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ

పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సినీ నటులు, నటకిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌లకు ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం లభించింది. కళారంగంలో వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం వారిని ఈ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. 2026 సంవత్సరానికి గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర

- మిగతా 2లో...

## ఎడిటర్ వ్యూ

# పాదయాత్ర అసలు ప్లాన్ అదేనా? వ్యూహం వర్కవుట్ అవుతుందా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు కేంద్రంలో పట్టు సడలలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా జగన్ పై ఉన్న కేసులు రవ్వంత కూడా కదలడం లేదు. అందులో టీడీపీ కేంద్రంలో ప్రధాన భాగస్వామిగా ఉంది. టీడీపీ వల్లనే కేంద్రంలో బీజేపీ మనుగడ కొనసాగుతుంది. అయినా సరే కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడంలో మాత్రం చంద్రబాబు విఫలమవుతున్నారు. జగన్ అది అడ్వాంటేజీగా తీసుకున్నారు. రెండేళ్లు గడిచిపోతుంది. మరో ఏడాదిన్నరలో జగన్ పాదయాత్రను ప్రారంభించబోతున్నారు. పాదయాత్ర మొదలయితే ఇక కేసుల్లో కదలిక ఉండటం కష్టమేనని అందరికీ తెలుసు. పాదయాత్ర సమయంలో కేసులను కదిలించి లేనిపోని సానుభూతిని కూటమి కొని తెచ్చుకోలేదు.

### అదే జగన్ ధీమా...

అందుకే జగన్ ధీమాగా ఉన్నట్లు కనపడుతుంది. మరొకవైపు పాదయాత్ర ఈసారి సుదీర్ఘంగా కొనసాగించాలని జగన్ నిర్ణయించుకున్నారు. దాదాపు ఏడాదిన్నరకు పైగానే ఆయన జనంలో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. జగన్ పాదయాత్రకు ఏదైనా అడ్డంకులు కల్పించినా, నిబంధనల పేరుతో అడ్డు చెప్పినా గత యువగళం పాదయాత్ర తరహాలో మరొకసారి ఏపీలో జగన్ కు అనుకూలంగా సెంటిమెంట్ రాసుకుంటుంది. అందుకే జగన్ పాదయాత్రకు దిగారు. తన పాదయాత్రకు ఏ మాత్రం అడ్డంకి సృష్టించినప్పటికీ అది తనకు, తన పార్టీకి అనుకూలంగా మారుతుందని జగన్ అంచనా వేస్తున్నారు. సానుభూతి కోసం జగన్ ఖచ్చితంగా ప్రయత్నించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.

### పాదయాత్ర మొదలయితే...

మరొకవైపు ఇప్పటికే క్యాడర్, లీడర్లు బయటకు వస్తున్నారు. ఇక పాదయాత్ర మొదలయితే మరింత ఉధృతి మొదలవుతుంది. అప్పుడు కేసుల పేరుతో ఏం చేసినా అది జగన్ కు అడ్వాంటేజీగా మారుతుందన్న అంచనాలున్నాయి. జగన్ కూడా అదే కోరుకుంటున్నాడు. తనపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి జైల్లో పెడితే చంద్రబాబు తరహాలో సానుభూతి వర్క్ అవుట్ అవుతుందని ఆశిస్తున్నారు. కానీ జగన్ స్ట్రాటజీ తెలిసిన చంద్రబాబు రాష్ట్రం నుంచి కాకుండా తమ చేతులకు మట్టి అంటకుండా కేంద్ర దర్యాప్తు సంస్థల చేత అరెస్ట్ చేయించాలన్న ఆలోచన చేసినా కూటమిలో బీజేపీ కూడా భాగస్వామి కాబట్టి అది కూడా జగన్ కు సానుకూలమైన అంశమే. అందుకే జగన్ ఈ వ్యూహానికి తెరతీశారు. చంద్రబాబు మాత్రం జగన్ కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకు రావడంలో విఫలమయ్యారన్న ముద్ర ఇప్పటికే టీడీపీ క్యాడర్ లో పడింది. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

## బంకర్ లో దాక్కున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ!

- మొదటి పేజి తరువాయి

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దావోస్ వేదికగా ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇరాన్ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. అమెరికా దాడి చేసే అవకాశం ఉండడంతో తమ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీని కాపాడుకోవడానికి చర్యలు చేపట్టారు. ఖమేనీని గుర్తుతెలియని ప్రాంతంలో ఉన్న బంకర్ లోకి తరలించినట్లు సమాచారం. టెహ్రాన్ లోనే ఈ బంకర్ ఉన్నప్పటికీ కొంతమంది ఉన్నతాధికారులకు తప్ప అది ఎక్కడుందనే విషయం ఎవరికీ తెలియదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయితే, ఖమేనీని ఉంచిన బంకర్ నుంచే టెహ్రాన్ లోని వివిధ ప్రాంతాలకు వెళ్లేలా పలు సొరంగాలకు అనుసంధానించినట్లు తెలుస్తోంది. సుప్రీం లీడర్ గా తన ఆఫీసు విధులు నిర్వర్తించేందుకు వీలుగా తన చిన్న కుమారుడు మసూద్ ఖమేనీకి బాధ్యతలు అప్పగించారని ఇరాన్ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కార్యనిర్వాహక వర్గంతో సమన్వయ పనులు కూడా ఆయనే చూడనున్నట్లు తెలిపాయి. అయితే, ఈ వార్తలను ఇరాన్ ప్రభుత్వ వర్గాలు అధికారికంగా ధృవీకరించలేదు.

## తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదు

- మొదటి పేజి తరువాయి

తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదని డీఎంకే అధినేత, సీఎం ఎం.కె. స్టాలిన్ స్పష్టం చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 'భాషా అమరవీరుల దినోత్సవం' సందర్భంగా గతంలో హిందీ వ్యతిరేక ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వారిని ఆయన స్మరించుకున్నారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని తమ రాష్ట్రం ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్టాలిన్ చెన్నైలోని భాషా అమరవీరులు తలముత్తు, నటరాజన్ స్మారకం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎండీఏ భవనంలో వారి విగ్రహాలను ఆవిష్కరించారు. "తమిళ భాషను ప్రాణంలా ప్రేమించే రాష్ట్రం, హిందీ రుద్దడాన్ని ఐక్యంగా ఎదుర్కొంది. ప్రతిసారీ అదే తీవ్రతతో నిరసన తెలిపింది" అని స్టాలిన్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందీ వ్యతిరేక ఉద్యమ చరిత్ర, డీఎంకే నేతలు సీఎన్ అన్నాదురై, ఎం. కరుణానిధి పాత్రను వివరిస్తూ ఒక వీడియోను కూడా పంచుకున్నారు. 1964-65 మధ్యకాలంలో హిందీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో ఆత్మార్పణం చేసుకున్న వారిని తమిళనాడు 'భాషా అమరవీరులు'గా గౌరవిస్తోంది. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 ద్వారా హిందీని రుద్దే ప్రయత్నం జరుగుతోందని డీఎంకే ఆరోపిస్తున్న నేపథ్యంలో తమిళనాడులో తమిళం, ఇంగ్లీష్ అనే ద్విభాషా సూత్రమే అమలవుతోంది. మరోవైపు అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ కూడా భాషా అమరవీరులకు నివాళులు అర్పించారు. "తల్లి తమిళం మా ప్రాణంతో సమానం" అని పళనిస్వామి పేర్కొన్నారు.

# సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'...

- మొదటి పేజి తరువాయి

హోం మంత్రిత్వ శాఖ శనివారం రాత్రి పద్మ పురస్కారాల జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ అవార్డులు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌లతో పాటు, మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం, విద్య)లకు పద్మశ్రీ లభించింది. తెలంగాణ నుంచి చంద్రమౌళి గడ్డమనుగు (సైన్స్ అండ్ ఇంజనీరింగ్), దీపికా రెడ్డి (కళలు), గూడూరు వెంకట్ రావు (వైద్యం) సహా పలువురు ఈ గౌరవాన్ని అందుకున్నారు.

కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్ఆర్ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

### పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైంది వీరే..

1. ఎ.ఇ. ముత్తునాయగం - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - కేరళ
2. అనిల్ కుమార్ రస్తోగి - కళలు - ఉత్తర ప్రదేశ్
3. అంకే గౌడ ఎం. - సామాజిక సేవ - కర్ణాటక
4. ఆర్మిడా ఫెర్నాండెజ్ - వైద్యం - మహారాష్ట్ర
5. అరవింద్ వైద్య - కళలు - గుజరాత్
6. అశోక్ ఖాడే - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
7. అశోక్ కుమార్ సింగ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - ఉత్తర ప్రదేశ్
8. అశోక్ కుమార్ హల్దార్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
9. బల్దేవ్ సింగ్ - క్రీడలు - పంజాబ్
10. భగవాన్‌దాస్ రైక్వార్ - క్రీడలు - మధ్యప్రదేశ్
11. భరత్ సింగ్ భారతి - కళలు - బీహార్
12. భిక్ల్యా లడక్యా ధిందా - కళలు - మహారాష్ట్ర
13. బిశ్వ బంధు (మరణానంతరం) - కళలు - బీహార్
14. బ్రిజ్ లాల్ భట్ - సామాజిక సేవ - జమ్మూ మరియు కాశ్మీర్
15. బుద్ధ రష్మి మణి - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - ఉత్తర ప్రదేశ్
16. డాక్టర్ బుధ్రి తాటి - సామాజిక సేవ - ఛత్తీస్‌గఢ్
17. చంద్రమౌళి గడ్డమనుగు - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
18. చరణ్ హెంబ్రామ్ - సాహిత్యం, విద్య - ఒడిశా
19. చిరంజీ లాల్ యాదవ్ - కళలు - ఉత్తర ప్రదేశ్
20. దీపికా రెడ్డి - కళలు - తెలంగాణ
21. ధార్మిక్‌లాల్ చునీలాల్ పాండ్యా - కళలు - గుజరాత్
22. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
23. గఫ్రుద్దీన్ మేవాతి జోగి - కళలు - రాజస్థాన్
24. గంభీర్ సింగ్ యోన్‌జోన్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
25. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం) - కళలు - ఆంధ్ర ప్రదేశ్
26. గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (ద్వయం) - కళలు - తమిళనాడు
27. గోపాల్ జీ త్రివేది - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - బీహార్
28. గూడూరు వెంకట్ రావు - వైద్యం - తెలంగాణ
29. హెచ్.వి. హండే - వైద్యం - తమిళనాడు
30. హాలీ వార్ - సామాజిక సేవ - మేఘాలయ
31. హరి మాధబ్ ముఖోపాధ్యాయ (మరణానంతరం) - కళలు - పశ్చిమ బెంగాల్
32. హరిచరణ్ సైకియా - కళలు - అస్సాం
33. హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్ - క్రీడలు - పంజాబ్
34. ఇందర్‌జిత్ సింగ్ సిద్ధూ - సామాజిక సేవ - చండీగఢ్
35. జనార్ధన్ బాపురావ్ బోథే - సామాజిక సేవ - మహారాష్ట్ర
36. జోగేష్ దేవరి - ఇతరాలు (వ్యవసాయం) - అస్సాం
37. జుజెర్ వాసి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - మహారాష్ట్ర
38. జ్యోతిష్ దేబ్‌నాథ్ - కళలు - పశ్చిమ బెంగాల్
39. కె. పజనివేల్ - క్రీడలు - పుదుచ్చేరి
40. కె. రామసామి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
41. కె. విజయ్ కుమార్ - సివిల్ సర్వీస్ - తమిళనాడు
42. కబీంద్ర పుర్కాయస్థ (మరణానంతరం) - పబ్లిక్ అఫైర్స్ - అస్సాం
43. కైలాష్ చంద్ర పంత్ - సాహిత్యం, విద్య - మధ్యప్రదేశ్
44. కళామండలం విమల మీనన్ - కళలు - కేరళ
45. కేవల్ కృష్ణన్ థక్రాల్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
46. ఖేమ్ రాజ్ సుంద్రియాల్ - కళలు - హర్యానా
47. కొల్లకల్ దేవకి అమ్మ జి - సామాజిక సేవ - కేరళ
48. కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
49. కుమార్ బోస్ - కళలు - పశ్చిమ బెంగాల్
50. కుమారసామి తంగరాజ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
51. ప్రొఫెసర్ (డా.) లార్స్-క్రిస్టియన్ కోచ్ - కళలు - జర్మనీ
52. లియుడ్మిలా విక్టోరోవ్నా ఖోఖ్లోవా - సాహిత్యం, విద్య - రష్యా
53. మాధవన్ రంగనాథన్ - కళలు - మహారాష్ట్ర
54. మాగంటి మురళీ మోహన్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
55. మహేంద్ర కుమార్ మిశ్రా - సాహిత్యం, విద్య - ఒడిశా
56. మహేంద్ర నాథ్ రాయ్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
57. మామిడాల జగదీశ్ కుమార్ - సాహిత్యం, విద్య - ఢిల్లీ
58. మంగళా కపూర్ - సాహిత్యం, విద్య - ఉత్తర ప్రదేశ్
59. మీర్ హాజీభాయ్ కసంభాయ్ - కళలు - గుజరాత్
60. మోహన్ నగర్ - సామాజిక సేవ - మధ్యప్రదేశ్
61. నారాయణ్ వ్యాస్ - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - మధ్యప్రదేశ్
62. నరేష్ చంద్ర దేవ్ వర్మ - సాహిత్యం, విద్య - త్రిపుర
63. నీలేష్ వినోద్‌చంద్ర మాండ్లేవాలా - సామాజిక సేవ - గుజరాత్
64. నురుద్దీన్ అహ్మద్ - కళలు - అస్సాం
65. ఒతువార్ తిరుత్తణి స్వామినాథన్ - కళలు - తమిళనాడు
66. డాక్టర్ పద్మ గుర్మెట్ - వైద్యం - లడఖ్
67. పల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి - వైద్యం - తెలంగాణ
68. పోఖిలా లెక్తేపి - కళలు - అస్సాం
69. డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కోరే - సాహిత్యం, విద్య - కర్ణాటక
70. ప్రతీక్ శర్మ - వైద్యం - యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
71. ప్రవీణ్ కుమార్ - క్రీడలు - ఉత్తర ప్రదేశ్
72. ప్రేమ్ లాల్ గౌతమ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - హిమాచల్ ప్రదేశ్
73. ప్రొసెన్‌జిత్ ఛటర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
74. డాక్టర్ పుణ్ణియమూర్తి నటేశన్ - వైద్యం - తమిళనాడు
75. ఆర్. కృష్ణన్ (మరణానంతరం) - కళలు - తమిళనాడు
76. ఆర్.వి.ఎస్. మణి - సివిల్ సర్వీస్ - ఢిల్లీ
77. రబిలాల్ తుడు - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
78. రఘుపత్ సింగ్ (మరణానంతరం) - ఇతరాలు (వ్యవసాయం) - ఉత్తర ప్రదేశ్
79. రఘువీర్ తుకారాం ఖేడ్కర్ - కళలు - మహారాష్ట్ర
80. రాజస్తపతి కాళియప్ప గౌండర్ - కళలు - తమిళనాడు
81. రాజేంద్ర ప్రసాద్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
82. రామారెడ్డి మామిడి (మరణానంతరం) - ఇతరాలు (పశు సంవర్ధన) - తెలంగాణ
83. రామమూర్తి శ్రీధర్ - ఇతరాలు (రేడియో ప్రసారాలు) - ఢిల్లీ
84. రామచంద్ర గోడ్‌బోలే, సునీత గోడ్‌బోలే (ద్వయం) - వైద్యం - ఛత్తీస్‌గఢ్
85. రతిలాల్ బోరిసాగర్ - సాహిత్యం, విద్య - గుజరాత్
86. రోహిత్ శర్మ - క్రీడలు - మహారాష్ట్ర
87. ఎస్.జి. సుశీలమ్మ - సామాజిక సేవ - కర్ణాటక
88. సంగ్యుసంగ్ ఎస్. పోంగెనర్ - కళలు - నాగాలాండ్
89. సంత్ నిరంజన్ దాస్ - ఇతరాలు (ఆధ్యాత్మికత) - పంజాబ్
90. శరత్ కుమార్ పాత్ర - కళలు - ఒడిశా
91. సరోజ్ మండల్ - వైద్యం - పశ్చిమ బెంగాల్
92. సతీష్ షా (మరణానంతరం) - కళలు - మహారాష్ట్ర
93. సత్యనారాయణ్ నువాల్ - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
94. సవితా పునియా - క్రీడలు - హర్యానా
95. ప్రొఫెసర్ షఫీ షౌక్ - సాహిత్యం, విద్య - జమ్మూ మరియు కాశ్మీర్
96. శశి శేఖర్ వెంపటి - సాహిత్యం, విద్య - కర్ణాటక
97. శ్రీరంగ్ దేవాబా లాడ్ - ఇతరాలు (వ్యవసాయం) - మహారాష్ట్ర
98. శుభా వెంకటేశ అయ్యంగార్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - కర్ణాటక
99. శ్యామ్ సుందర్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
100. సిమాంచల్ పాత్రో - కళలు - ఒడిశా
101. శివశంకరి - సాహిత్యం, విద్య - తమిళనాడు
102. డాక్టర్ సురేష్ హనగవాడి - వైద్యం - కర్ణాటక
103. స్వామి బ్రహ్మదేవ్ జీ మహారాజ్ - సామాజిక సేవ - రాజస్థాన్
104. టి.టి. జగన్నాథన్ (మరణానంతరం) - వాణిజ్యం, పరిశ్రమలు - కర్ణాటక
105. తగా రామ్ భీల్ - కళలు - రాజస్థాన్
106. తరుణ్ భట్టాచార్య - కళలు - పశ్చిమ బెంగాల్
107. టెచి గుబిన్ - సామాజిక సేవ - అరుణాచల్ ప్రదేశ్
108. తిరువారూర్ భక్తవత్సలం - కళలు - తమిళనాడు
109. తృప్తి ముఖర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
110. వీళినాథన్ కామకోటి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
111. వెంపటి కుటుంబ శాస్త్రి - సాహిత్యం, విద్య - ఆంధ్ర ప్రదేశ్
112. వ్లాదిమిర్ మెస్త్విరిష్విలి (మరణానంతరం) - క్రీడలు - జార్జియా
113. యుమ్నమ్ జాత్రా సింగ్ (మరణానంతరం) - కళలు - మణిపూర్

## సిక్కు తలపాగా ధరించిన పవన్ కల్యాణ్..

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం మహారాష్ట్రలోని ప్రఖ్యాత నాందేడ్ తఖ్త్ సచ్ ఖండ్ గురుద్వారాను సందర్శించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి ఆయన ఈ పర్యటనలో పాల్గొన్నారు. సిక్కుల పదో గురువు గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ఇరువురు నేతలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పవిత్ర చాదర్‌ను సమర్పించారు. గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొనేందుకు నాందేడ్ వచ్చిన పవన్ కల్యాణ్, మధ్యాహ్నం సచ్ ఖండ్ గురుద్వారాకు చేరుకున్నారు. గురుద్వారా ఛైర్మన్ డాక్టర్ విజయ్ సత్పాల్ సింగ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా గురుద్వారా ప్రముఖులు పవన్ కల్యాణ్‌కు సంప్రదాయ సిక్కు తలపాగాను అలంకరించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌తో కలిసి ప్రధాన మందిరంలోకి ప్రవేశించారు. గురు గోవింద్ సింగ్ సమాధి వద్ద ప్రార్థనలు చేసి, చాదర్ సమర్పించారు. గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రంతో పవన్ కల్యాణ్, ఫడ్నవిస్‌లను ఆశీర్వదించారు. దర్శనం అనంతరం గురుద్వారా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ డొనేషన్ మెషీన్‌ను వారు ప్రారంభించారు. అంతకుముందు, తొలిసారి గురుద్వారాకు విచ్చేసిన పవన్ కల్యాణ్‌ను సిక్కు మత పెద్దలు ఘనంగా సత్కరించారు. గురుద్వారా జ్ఞాపికతో పాటు, సిక్కులు పవిత్రంగా భావించే కిర్పాన్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... "గురు తేగ్ బహదూర్ సింగ్ దేశం మొత్తానికి స్ఫూర్తిప్రదాత. ఆయన చేసిన త్యాగం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అలాంటి మహనీయుడి షాహిదీ సమాగమంలో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను" అని తెలిపారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటైన ఈ గురుద్వారా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## ప్రభుత్వ జీతం నాకు వద్దు.. ఒక్క రూపాయి కూడా తీసుకోను

ప్రముఖ యోగా, ప్రకృతి వైద్య నిపుణుడు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు తన ప్రభుత్వ పదవికి సంబంధించి ఒక ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యోగా, నేచురోపతి విభాగం సలహాదారుగా నియమితులైన ఆయన, క్యాబినెట్ హోదా ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి జీతభత్యాలు గానీ, ఇతర సౌకర్యాలు గానీ స్వీకరించబోనని స్పష్టం చేశారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. గతేడాది డిసెంబర్‌లో సీఎం చంద్రబాబు.. మంతెన సత్యనారాయణ రాజును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించిన విషయం తెలిసిందే. బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రభుత్వం చేపడుతున్న 'సంజీవని' వంటి ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేందుకు ఆయన సలహాలు తీసుకోవాలని సీఎం భావించారు. ఈ నేపథ్యంలో మంతెనతో సీఎం చంద్రబాబు దాదాపు 20 నిమిషాల పాటు చర్చించి, పదవిని చేపట్టాలని కోరారు. అయితే, ఈ పదవిని స్వీకరించడానికి తాను మొదట విముఖత చూపినట్లు మంతెన తెలిపారు. కేవలం తెరవెనుక ఉండి సలహాలు ఇస్తానని చెప్పగా, అధికారిక హోదా ఉంటేనే సూచనలకు విలువ ఉంటుందని, పనులు వేగంగా జరుగుతాయని సీఎం చంద్రబాబు నచ్చజెప్పినట్లు వివరించారు. ముఖ్యమంత్రి కోరికను కాదనలేక పదవిని స్వీకరించడానికి అంగీకరించినప్పటికీ, తాను కొన్ని కఠినమైన షరతులు విధించినట్లు మంతెన పేర్కొన్నారు.

"నేను ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా జీతంగా తీసుకోను. ప్రభుత్వ వాహనం సహా ఎలాంటి సౌకర్యాలు వినియోగించుకోను. ఈ నిబంధనలకు అంగీకరిస్తేనే బాధ్యతలు చేపడతాను" అని సీఎంకు తేల్చిచెప్పగా, ఆయన అందుకు సమ్మతించారని మంతెన వెల్లడించారు. గత 35 ఏళ్లుగా తన పుస్తకాలపై వచ్చే ఆదాయంతోనే జీవిస్తున్నానని, తాను నిర్వహిస్తున్న ఆశ్రమం నుంచి కూడా జీతం తీసుకోలేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ ధనం ప్రజలదేనని, దానిని స్వీకరించకూడదనేది తన జీవిత నియమమని ఆయన అన్నారు.

## 'మన్ కీ బాత్' లో అనంతపురం గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీ

- మొదటి పేజి తరువాయి

దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.

2026 సంవత్సరంలో తొలిసారిగా జరిగిన 130వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా చాలా కాలంగా వర్షాభావ పరిస్థితులతో, నీటి కొరతతో అల్లాడుతోందని గుర్తుచేశారు. ఈ క్లిష్ట పరిస్థితులను అధిగమించడానికి స్థానిక ప్రజలు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా, స్వయంగా 'చేతను' అనే కార్యక్రమం ద్వారా జలాశయాల పునరుద్ధరణకు నడుం బిగించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు 10కి పైగా చెరువులు, కుంటలను పునరుద్ధరించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 7 వేలకు పైగా మొక్కలను నాటారని మోదీ వివరించారు. కరవు సీమలో పచ్చదనం నింపేందుకు, భూగర్భ జలాలను పెంచేందుకు వారు చేస్తున్న ఈ సామూహిక కృషి దేశానికే ఆదర్శమని ప్రశంసించారు

## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం..

త్వరలో జరగనున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ ఎంపీలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రానికి అత్యధికంగా కేంద్ర నిధులు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీలకు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని చంద్రబాబు సూచించారు. ముఖ్యంగా అమరావతి మౌలిక సదుపాయాల అభివృద్ధికి రెండో విడత నిధులు, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం, విశాఖ రైల్వే జోన్‌కు నిధులు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, జాతీయ రహదారుల వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇప్పటికే అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడతలో కూడా ఇదే తరహా సాయం కోరుతున్నాం" అని పేర్కొన్నారు. అలాగే, "పోలవరం ప్రాజెక్టును 2027 కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాము. ఆ దిశగా కేంద్రం కూడా సహకరించాలి" అని వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అధిక నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎంపీలందరూ చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం ఆదేశాలతో, బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ వాణిని బలంగా వినిపించేందుకు టీడీపీ ఎంపీలు సిద్ధమవుతున్నారు.

## జగన్‌కు ఆ అర్హతే లేదు

- మొదటి పేజి తరువాయి

కాదని, అధికారం కోసమని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలోకి ఉన్న సమయంలో ఇసుక, మైనింగ్, లిక్కర్, భూ కబ్జాలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. అసత్యాలు ప్రచారం చేయడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అని వ్యాఖ్యానించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేప పధకాలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్నా.. వైసీపీ అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చెబుతున్న అసత్యాలను టీడీపీ నేతలు, కార్యకర్తలు తిప్పికొట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు.

## ఎవరికీ తలవంచం

- మొదటి పేజి తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘం టీవీకే పార్టీకి 'విజిల్' గుర్తు కేటాయించిన సంగతి తెలిసిందే. దీన్ని ఆయన ఇక్కడ ఆవిష్కరించారు. 'తమిళనాడు ఎన్నికల్లో ఒంటరిగానే విజయం సాధిస్తాం. అందుకు తగ్గ సైన్యం మావద్ద ఉంది. ఇది ఎన్నికల పోరు కాదు.. ప్రజాస్వామ్య యుద్ధం. అన్నాడీఎంకే ప్రత్యక్షంగా.. డీఎంకే పరోక్షంగా భాజపాకి సరెండర్ అయ్యాయి. టీవీకే ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గదు. డీఎంకే ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చింది. ఎవరికీ తలవంచం.. దేనికీ రాజీపడే ప్రసక్తే లేదు. మనమందరం కలిసికట్టుగా ఉంటే విజయం మనదే. రాష్ట్రంలో అవినీతి అంతానికి సమయం ఆసన్నమైంది' అని విజయ్ అన్నారు. దుష్ట శక్తులను, అవినీతిపరులను ఎదుర్కొనే ధైర్యం తమ పార్టీకి మాత్రమే ఉందన్నారు.

# సేవాదళం ఆధ్వర్యం లో మెగా రక్తదాన శిబిరం




**అల్లవరం,పెన్ పవర్,జనవరి25:**ఓడలరేవు గ్రామం లో సేవాదళం ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఓడలరేవు సర్పంచ్ మల్లాడి మంగయ్యమ్మ ఉమామహేశ్వరరావు,మాజీ సర్పంచ్ కొల్లు సత్యవతి విష్ణుమూర్తి పాల్గొనీ ప్రారంభించారు.ఈ మెగా రక్తదాన శిబిరం లో సుమారు 70 మంది సభ్యులు తో పాటు పలువురు గ్రామస్తులు రక్త దానం చేశారు.16 వ సారి రక్తదానం చేసిన బెండమూర్లంక టీడీపీ ప్రధాన కార్యదర్శి యాళ్ళ ఈశ్వరరావు ను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ సేవాదళం 2019 లో మొదలు పెట్టి ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమాలు చేసి ,ఇప్పుడు మేధా రక్తదానం చేసి కొంత మంది ప్రాణాలు రక్షణ కొరకు ఆసరా గా నిలుస్తున్నారని సేవాదళం సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ రక్తదాన శిబిరానికి ప్రముఖ వైద్యులు గంటా రత్న బెనర్జీ తో పాటు, పలువురు సేవాదళం సంఘానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తు లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవాదళం సభ్యులు పాల్గొన్నారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# ప్రజలకు కొత్త చట్టాలపై అవగాహన





**పల్లె నిద్రలో జగ్గంపేట ఎస్సై**

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 25:** నేర రహిత సమాజమే లక్ష్యంగా పల్లె నిద్ర కార్యక్రమాన్ని శనివారం రాత్రి జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రఘునాథరావు ప్రజలకు కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు, పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, ముఖ్యంగా ఫోక్సో చట్టం గురించి వివరించారు. బాల్య వివాహాలు నేరమని వాటిని అడ్డుకోవడంలో గ్రామస్తులు సహకరించాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యువత డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతలో హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. పోలీసు ప్రజల మధ్య నమ్మకం పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఎస్సై టి.రఘునాథ రావు పేర్కొన్నారు.

# నిమ్మకాయల చినరాజప్పను కలిసిన మాజీ మంత్రి ముద్రగడ.

**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 25:** మాజీ హోం శాఖామంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పను, మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం సామర్లకోట మండలం అచ్చంపేట చినరాజప్ప క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ముద్రగడ పద్మనాభం గత కొంత కాలం క్రితం అనారోగ్యంతో హాస్పటల్లో చికిత్స పొందుతున్న సమయంలో చినరాజప్ప పరామర్శించడానికి వెళ్లారు. దీంతో ముద్రగడ ఆదివారం చినరాజప్పను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు.ఆయన వెంట గణేశుల రాంబాబు, గౌతు స్వామి,పెంటకోట నాగబాబు తదితరులు ఉన్నారు.



# సెయింట్ ఫ్యాట్రిక్స్‌లో అఖిలభారత గణతంత్ర
## చదరంగ పోటీలు ఘనంగా నిర్వహణ






**రావులపాలెం, పెన్ పవర్, జనవరి 25:**రావులపాలెంలోని సెయింట్ ఫ్యాట్రిక్స్ అకాడమీలో అకాడమీ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ మనూ మాథ్యూ అధ్యక్షతన కాల్ఫ్యూజియన్ చెస్ అకాడమీ మరియు ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన అఖిలభారత గణతంత్ర చదరంగ పోటీలు ఆదివారం అట్టహాసంగా జరిగాయి.ఈ పోటీలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త, అన్నదాత చిన్నం తేజా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో స్థాపించబడిన ఏకైక విద్యాసంస్థ సెయింట్ ఫ్యాట్రిక్స్ అకాడమీ రావులపాలెంలో ఉండటం గర్వకారణమని తెలిపారు. చదువుతో పాటు ఆటపాటలను ప్రోత్సహిస్తూ విద్యార్థుల్లో మానసిక వికాసం, మానవ విలువలను పెంపొందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న అకాడమీ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 270 మంది బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. అండర్-16, అండర్-13, అండర్-9 విభాగాల్లో విడివిడిగా పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కపిలేశ్వరపురం పారిస్ ఫీస్ట్ రెవరెండ్ ఫాదర్ గుత్తికొండ స్లీవరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఆటపాటలు కీలక పాత్ర పోషిస్తాయని, చదువుతో పాటు శారీరక, మానసిక ఎదుగుదల ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో క్రియేటివ్ గ్రీన్ ఇన్వెన్షన్స్ అధినేత కొవ్వూరి నరేష్ రెడ్డి, దేవి జ్యూయలర్స్ అధినేత ఆరేటి సూర్యచంద్ర రావు, సాయి తేజ ఎంటర్‌ప్రైజెస్ అధినేత ద్వారంపూడి శ్రీనివాస రెడ్డి, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వై. సుమన్, టోర్నమెంట్ న్యాయనిర్ణేత వి. కుమార్, డైరెక్టర్ వి. హైమావతి, అకాడమీ కమ్యూనిటీ లీడర్ రెవరెండ్ బ్రదర్ సోల్మన్ అలెగ్జాండర్, స్పోర్ట్స్ సెక్రటరీ రెవరెండ్ బ్రదర్ శశి రాజు, పీఈటీలు విజయ్, శైలస్, అకాడమీ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహనీయులు దొమ్మేటి



**సూర్యారావుపేటలో ఆయన విగ్రహం ఏర్పాటు అభినందనీయ.**

**మంత్రి వాసంశెట్టి సుభాష్ తో కలిసి విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు.**



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 25;**19వ శతాబ్దం తొలినాళ్లలోనే సమాజం కోసం, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం విద్యాపరంగా దొమ్మేటి వెంకటరెడ్డి ముందడుగు వేశారని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని సూర్యారావుపేటలో జరిగిన దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వారు కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్,జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ ఈశ్వరి, తదితరులతో కల్సి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా శెట్టిబలిజ సంఘ నేతల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలుకుతూ స్థానిక కొత్తూరు సెంటర్ నుంచి సూర్యారావు పేట వరకు భారీ ర్యాలీగా తీసుకుని వెళ్లారు. విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథులందరికీ మెమెుటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయులు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శెట్టిబలిజ సంఘ నేత, మాజీ సర్పంచ్ కాలా సాయిబాబును వారు ప్రశంసించి, సత్కరించారు. దొమ్మేటి వెంకటరెడ్డి అంటే మహాత్మా గాంధీ కంటే ముందే వయోజన విద్య అభివృద్ధి కోసం, సమాజంలో అందరూ విద్యావంతులు కావాలనే దృక్పథంతో చర్యలు తీసుకున్న గొప్ప వ్యక్తని కొనియాడారు. బర్మా వెళ్ళి, అక్కడ ఆయన స్వశక్తితో వ్యాపార దిగ్గజంగా ఎదిగినా ఆనాడు సమాజంలో విద్య ఉన్నవారు, విద్య లేనివారు మధ్య ఉన్న వ్యత్యాసాలు గ్రహించి, విద్యలేని వారిలో ఉన్న వెనుకబాటు తెనాలి గమనించి అందరూ విద్యవంతులు కావాలనే తపనతో ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఆనాడు శెట్టిబలిజ సామాజికవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా పాటుపడి సామాజిక వర్గానికి సమాజంలో గౌరవం పెరిగే విధంగా శెట్టిబలిజ నామధేయం చేశారని, సామాజిక వర్గంలో విద్యాభివృద్ధికి, సామాజిక భవనాల నిర్మాణానికి కృషి చేసి ఎన్నో గొప్ప పనులు చేసిన నాయకులు దొమ్మేటి వెంకటరెడ్డి అని అన్నారు. శెట్టిబలిజ సామాజికవర్గం, బీసీ సామాజిక వర్గీయులు నేటికీ ఆయనను గుర్తుపెట్టుకుని ఆయన ఆశయాలను సాధించుకోవాలనే తపనతో ఆయన బాటలో పయనిస్తున్నారంటే దొమ్మేటి వెంకటరెడ్డి గొప్పదనం తెలుస్తుందన్నారు. ఆయన ఆశయాలను సాధించడానికి అందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు కాలా జయరాజు, టిడిపి గ్రామ అధ్యక్షుడు కాలా ప్రసాద్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు కేతా రాంబాబు, టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షుడు చెల్లబోయిన శ్రీనివాస్, చెల్ల బోయిన నాగ చక్రవర్తి, కూటమి నాయకులు, కార్యకర్తలు, సంఘ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# మన పర్యావరణాన్ని మనమే కాపాడుకుందాం
## ఆరు సంవత్సరాల చిన్నోడి వినూత్న ప్రచారం





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 25:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన ఆరు సంవత్సరాల బాల ఇంద్రజాలికుడు రుషిత్ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా వినూత్న కార్యక్రమాన్ని చేపట్టాడు.

తన చిన్న బైక్‌పై గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ,పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరంపై ర్యాలి సందర్శకులు, పర్యాటకుల్లో అవగాహన కల్పించాడు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి క్లాత్ బ్యాగ్‌లను వినియోగించాలనే సందేశాన్ని ప్రజలకు అందించాడు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రుషిత్ మొత్తం 76 క్లాత్ బ్యాగ్‌లను పంపిణీ చేసి అందరి మన్ననలు పొందాడు. ఈ సందర్భంగా చిన్న వయసులోనే సమాజ హిత కార్యక్రమం చేపట్టిన రుషిత్‌ను పర్యాటకులు, స్థానికులు అభినందించారు.



# ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 25:** జగ్గంపేట మండలంలోని కాట్రావులపల్లి గ్రామ శివారున శనివారం అర్ధరాత్రి పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావుకు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.14,200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు. జగ్గంపేట మండల పరిధిలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రఘునాథరావు హెచ్చరించారు.

# పి వి ఆర్ ట్రస్ట్ డిగ్రీ కళాశాల (1981- 1984) బి.కాం. గురు శిష్యుల అపూర్వ కలయిక





**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 25:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో ఆదివారం పి వి ఆర్ ట్రస్ట్ డిగ్రీ కళాశాల (1981- 1984) సంవత్సరం బి.కాం. గురు శిష్యుల అపూర్వ కలయిక జరిగింది. ఇది పాత కొత్త తరాలకు వారధులు నవీన యుగానికి రథసారదులు

అరవై ఏళ్ళ అనుభవం గల యువ సమ్మేళనం అత్యంతవుత్సాపూరిత వాతావరణంలో సాగింది.. 70 ఏళ్లు నిండిన వారంతా కుర్రాళ్లు గా మారిపోయి వాళ్లు చేసిన అల్లరి ఆనందానికి అవధులు లేకుండా పోయింది.. ఆనాటి మధురానుభూతులను నెమరువేసుకుని ఒకరినొకరు వారితోగల స్నేహ సంబంధాలు గుర్తుచేసుకున్నారు..మ్యూజికల్ చైర్స్,లెమన్ అండ్ స్పూన్ వంటి గేమ్స్ ఆడారు.అనాటి గురువులకు శిష్యులు భక్తి శ్రద్ధలతో సన్మానించుకున్నారు.అలాగే ఇటీవల ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డ్ అందుకునందుకు ఆదిత్య యూనివర్సిటీ ప్రో. చాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతరావు,గ్రంథాలయాధికారి డా.నల్లమిల్లి శేషారెడ్డి,ప్రొఫెసర్లు హైమావతి,చిన్నారావు, సూరిబాబు, చంద్రశేఖర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విందు వినోదం తో ఆనందంగా గడిపారు.

# యోగ విద్య పీఠం ఆధ్వర్యంలో ఘనంగా సూర్య నమస్కారాసనాల పోటీలు



**కాకినాడ,పెన్ పవర్, జనవరి 25:**రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏపీ యోగ విద్య పీఠం కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీనగర్ ఆదిత్య స్కూల్ ఓపెన్ ఆడిటోరియం గ్రౌండ్స్‌లో ఘనంగా సూర్య నమస్కారాసనాల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు, యోగాచార్యులు చిట్టూరి చిట్టిబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సూర్య నమస్కారాసనాలు మనిషిని ఆరోగ్యంగా,అందంగా, క్రమశిక్షణతో తీర్చిదిద్దే అత్యుత్తమ సాధనలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ ఆదిత్య ఇంటర్ హాస్టల్‌కు చెందిన సుమారు 300 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. పోటీలకు ముందు చిట్టిబాబు సారథ్యంలో ప్రార్థనతో కూడిన సామూహిక సూర్య నమస్కారాల అభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్య నమస్కారా సనాల విశిష్టత,సాధనలో తీసుకో వాల్సిన మెలుకువలను వివరించిన ఆయన, వేసవి కాలంలో ఉదయం 7 గంటలలోపు, ఇతర కాలాల్లో ఉదయం 8 గంటలలోపు సూర్యకిరణాలు శరీరంపై పడే సమయంలోనే అభ్యాసం చేయాలని సూచించారు. కుడి నాసిక ద్వారం ద్వారా శ్వాస ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు వేగంగా వ్యాయామ పద్ధతిలో చేయడం మంచిదని, ఎడమ నాసిక ద్వారం ద్వారా శ్వాస ప్రవాహం ఎక్కువగా ఉంటే నెమ్మదిగా యోగ పద్ధతిలో చేయడం ప్రయోజనకరమని తెలిపారు. వ్యాయామం,యోగాసనం,ప్రాణాయామం, ప్రార్థన, ధ్యానం అన్నింటి సమ్మేళనంగా మన పూర్వీకులు సూర్య నమస్కారాలను రూపొందించారని, రోజూ తక్కువ సమయంలోనే ఈ సాధన ద్వారా విద్యార్థులు శరీరమనసులను రీఛార్జ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ కేర్‌టేకర్లు పద్మ, గౌతమి తదితరులు పాల్గొన్నారు.సదా యోగ సేవలో ఏపీ యోగ విద్య పీఠం కాకినాడ జిల్లా శాఖ ధన్యవాదాలు తెలియజేసింది.

# ఫిట్ ఇండియా సైక్లింగ్ డ్రైవ్ ఓటర్ల అవగాహన ర్యాలీ ప్రారంభం






జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్

**కాకినాడ, పెన్ పవర్, జనవరి 25:**16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జెడ్పీ జంక్షన్ వద్ద నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీవీ సత్యనారా యణ కూడా పాల్గొన్నారు.జెడ్పీ జంక్షన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సీబీఎం జంక్షన్, త్రీ లైట్ జంక్షన్ మీదుగా వివేకానంద పార్కు వరకు కొనసాగింది. ఫిట్ ఇండియా సైక్లింగ్ డ్రైవ్‌లో భాగంగా నిర్వహించిన ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్,మున్సిపల్ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయ ణలు అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ర్యాలీలో వివిధ శాఖలకు చెందిన అధికారులు,ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వాకర్స్ హెల్త్ క్లబ్ జిల్లా 103 గవర్నర్ గా తోలేటి సూర్యనారాయణ ప్రమాణ స్వీకారం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 25:** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు సామాజిక భవనంలో వాకర్స్ హెల్త్ క్లబ్ జగ్గంపేట చాప్టర్ 152 ఏరియా 1 ఆధ్వర్యంలో జిల్లా 103 వాకర్స్ గవర్నర్ గా జగ్గంపేట రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ సంఘం అధ్యక్షులు, కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు కాపు సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి తోలేటి సూర్యనారాయణ ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.రవిరాజు గవర్నర్ తోలేటి సూర్యనారాయణ, క్యాబినెట్ మెంబర్స్ తో ప్రమాణస్వీకారం చేయించారు. మరో ముఖ్యఅతిథిగా హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకారం చేసిన తోలేటి సూర్యనారాయణను క్యాబినెట్ సభ్యులను అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవిరాజు మాట్లాడుతూ ప్రపంచంలో వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ 1650 క్లబ్ లతో 5లక్షల మంది సభ్యులతో ఆరోగ్యమే మహాభాగ్యం, నడు నడిపించు అనే నినాదంతో పనిచేస్తుందని, ప్రతి ఒక్కరూ నడవాలని నడక ఆరోగ్యానికి మంచిదని వాకర్స్ క్లబ్ స్థాపించడం జరిగిందని అనేక ఆరోగ్య శిబిరాలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలు కూడా చేస్తున్నామన్నారు. వాకర్స్ క్లబ్ లో సభ్యులందరికీ హెల్త్ కం ఐడి కార్డులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గవర్నర్ తోలేటి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జగ్గంపేట కు వాకర్స్ క్లబ్ కోసం స్థలం ఇమ్మని కోరుతూ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు వినతిపత్రం అందజేయ గా ఆయన వెంటనే స్పందించి జగ్గంపేట కోనేటి వద్ద వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్న పార్కు వద్దనే స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి ఎస్ శర్మ, కోడూరి రంగారావు, రావి కృష్ణారావు, పి గోవింద గుప్తా, ఎం భాస్కరరావు, కోనేటి రవిరాజు, ముని కృష్ణ యాదవ్, డాక్టర్ నాగేంద్ర , తాతారావు , మల్లేశ్వరరావు, వెత్సానాగ సత్య ,పూర్రే సూరన్న ,ఇళ్ళబుద్దాజీ,డి సత్యనారాయణ మూర్తి ,సమ్మెట సాయిరాం , జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రాయి సాయి పొట్టి రాజేష్ ,మానేపల్లి సతీష్ కొత్త నాగ పండు ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి.





-ముదునూరి మురళీ కృష్ణంరాజు.

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్,జనవరి 25:** శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. పిఠాపురం మండలం రాపర్తి గ్రామంలో సుధీర్ రాజు ఆహ్వానం మేరకు శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించారు.ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషదాయకమన్నారు. స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపైనా ఉండాలని ఆ భగవంతున్ని ఈ సందర్భంగా ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జువ్వల దొరబాబు,పోకనాటి వెంకటేశ్వరరావు,ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంలో పల్లె రోడ్లకు మహర్దశ- కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 25;**కూటమి ప్రభుత్వంలో పల్లె రోడ్లకు మహర్దశ చేకూరిందని, నూతన కళతో మౌలిక సదుపాయాలు కల్పన, అభివృద్ధి పరుగులు పెడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆదివారం మండలంలోని కొత్తూరు సెంటర్ నుండి సంధిపూడి, చింతలూరు నుండి సూర్యారావుపేట వరకు ఆర్ అండ్ బి నిధులు రూ. 65 లక్షలతో రహదారుల మరమ్మతు పనుల ప్రారంభ కార్యక్రమాల్లో ఆయన కొత్తపేట జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఆర్ అండ్ బి డిఈ సూర్యనారాయణతో కలిసి పాల్గొన్నారు. మొదటగా రూ. 35లక్షల నిధులతో చేపట్టిన కొత్తూరు సెంటర్ నుంచి సంధిపూడి ఆర్ అండ్ బి రహదారికి, తరువాత రూ.30లక్షలతో చేపట్టనున్న చింతలూరు, సూర్యారావుపేట ఆర్ అండ్ బి రహదారికి కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రహదారులు చంద్రంగా మారడంతో తాత్కాలిక మరమ్మత్తు పనులు జరుగుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి రహదారిని అభివృద్ధి చేస్తూ, శాశ్వత నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, ఎంపీడీవో ఏ.రాజు, సర్పంచులు సంగీత సుభాష్, తోట భవాని వెంకటేశ్వర్లు, మార్గాని కరుణ ఏసు, నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి, వైట్ల గంగరాజు, ఇతర ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం లో స్పార్క్ ఫౌండేషన్ గ్జిన్నో సమ్మిట్ విజయవంతం.







స్పార్క్ ఫౌండేషన్ కీలక సంస్థలతో అవగాహన ఒప్పందాలు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 25:** స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గ్జిన్నో సమ్మిట్ విజయవంతం అయ్యింది. స్థానిక వేదిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సదస్సు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూరల్ ప్రాంతాల్లో మొట్ట మొదట సరిగా నిర్వహించబడింది. ఎక్స్ఇన్నో సమ్మిట్ , కృత్రిమ మేధస్సు , సైబర్ సెక్యూరిటీ, ఎంట్రప్రెన్యూర్‌షిప్ అభివృద్ధి రంగాలపై దృష్టి సారిస్తూ నిలిచింది. ఈ సమ్మిట్‌ను స్పార్క్ ఫౌండేషన్ నిర్వహించగా, సహ-భాగస్వామిగా, గ్రోవ్ గ్రోత్ ,

గూగుల్ జెమినీ టెక్నాలజీ భాగస్వామిగా వ్యవహరించాయి.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు, చైతన్య విద్యాసంస్థల అధినేత చైతన్య రాజు, జి జి యు చైర్మన్ సత్యనారాయణ రాజు, ఐఎఫ్ఎస్ అధికారి శివకుమార్ గంగల్, మణిహంస పవర్ ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వెలగల వెంకట రెడ్డి , స్పార్క్ ఫౌండేషన్ చైర్మన్ సాయి సందీప్, సీఈఓ సాయి ప్రదీప్, గ్రోవ్ గ్రోత్ వ్యవస్థాపకుడు సీఈఓ మనోజ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా స్పార్క్ ఫౌండేషన్ కీలక సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. గ్రోవ్ గ్రోత్, మణిహంస పవర్ ప్రాజెక్ట్స్, జి జి యు, ఏ ఎల్ ఐ ఫౌండేషన్ సంస్థలతో ఎం ఓ యు లు కుదిరి, భవిష్యత్తులో టెక్నాలజీ, ఆవిష్కరణ, స్టార్టప్ అభివృద్ధి, సామాజిక ప్రభావ కార్యక్రమాలు సంయుక్తంగా అమలు చేయాలని నిర్ణయించు కున్నారు. ప్రజాపాలన , ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగం, ఎదుగుతున్న సైబర్ నేరాలు , భద్రతా వ్యవస్థలు, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి వంటి అంశాలపై ఆధారిత సవాళ్లు నిర్వహించబడగా, పాల్గొన్న విద్యార్థులు బృందాలుగా పనిచేసి డిజిటల్ భద్రత, గ్రామీణ ఆవిష్కరణలు, విస్తరించగల వ్యాపార నమూనాలు పై సాంకేతిక పరిష్కారాలను ప్రతిపాదించారు.ఈ కార్యక్రమం ఏలేశ్వరం ప్రాంతంలో ఇప్పటివరకు నిర్వహించబడిన తొలి సాంకేతిక సమ్మిట్‌గా చరిత్రలో నిలిచింది. వందలాది యువ వృత్తి నిపుణులు, విద్యార్థులు, మరియు ఆవిష్కర్తలు ఈ సమ్మిట్‌ను సందర్శించి, తమ ఉత్సాహభరితమైన పాల్గొనుటతో సదస్సు విజయవంతమైంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పెద్దాపురం డి. ఎస్పి డి శ్రీహరి రాజు, చైతన్య విద్యా సంస్థల అధినేత చైతన్య రాజు లు ముందుగా జిన్నో సమీట్లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దాపురం డిఎస్పీ శ్రీహరి రాజు మాట్లాడుతూ స్పార్క్ సంస్థ జిన్నో సమ్మిట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇంత పెద్ద సమ్మిట్ను ఏర్పాటు చేయడం స్పార్క్ సంస్థ ను అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పట్టణంలోనూ, మండల హెడ్ క్వార్టర్ లోను నిర్వహిస్తే సైబర్ నేరాలపై అవగాహన మరింత పెరుగుతుందని, ఇప్పటికే చాలా వరకు సైబర్ నేరాలను అరికట్టగలుగుతున్నామనిఅన్నారు. గ్రామీణ యువతకు ఆధునిక టెక్నాలజీని, మరెన్నో వైజ్ఞానిక ఆవిష్కరణలను విద్యార్థులకు అందిస్తున్న స్పార్క్ ఫౌండేషన్ సంస్థ ను చైతన్య రాజు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రశంసించారు. ఈ సదస్సుకు స్థానిక నాయకులు లింగంపర్తి పిఏసిఎస్ అధ్యక్షుడు పెంటకోట మోహన్, అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి, జిల్లాలో వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు.

# భక్తిశ్రద్ధలతో రథసప్తమి వేడుకలు

**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 25 :** లోక బాంధవుడు, ఆరోగ్య ప్రదాత అయిన సూర్య భగవానుడి జయంతి అయిన రథసప్తమి పర్వదినాన్ని పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో గ్రామాల్లో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రథసప్తమి పర్వదినం ఆదివారంతో కలిసి రావడంతో ఆలయాలన్నీ భక్తజన సంద్రమయ్యాయి. భక్తులు వేకువజామునే జిల్లేడు ఆకులను శిరస్సుపై ఉంచుకుని పవిత్ర స్నానాలు ఆచరించారు. సూర్యోదయ వేళ సూర్య కిరణాలు సోకేలా తమ ఇంటి ముంగిట పాలు పొంగించి, పరమాన్నాన్ని నైవేద్యంగా సమర్పించి ఆదిత్యుని ఆశీస్సులు అందుకున్నారు. పెద్దాపురం పట్టణంలోని అమరగిరి (పాండవులమెట్ట) పై వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ పంచాయతన నవగ్రహ సహిత శ్రీఛాయా, ఉషా, పద్మినీ, ప్రజ్ఞాదేవీ సమేత శ్రీ సూర్యనారాయణమూర్తి స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఉదయం నుంచి శ్రీసూర్యనారాయణమూర్తి స్వామి వారికి సుప్రభాత సేవ, కలశ స్థాపన, అంకురార్పణ, గణపతిపూజ, మండపారాధన, అష్టోత్తర ఘటాభిషేకం, మహన్యాస పూర్వక ఏకాదశవార మహా రుద్రాభిషేకం, ఉత్సవ మూర్తులకు సహస్ర కుంకుమ పూజ, వివిధ విశేష పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం పాలపొంగలి కార్యక్రమం, సాయంత్రం స్వామి వారికి పుష్పయాగం, సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రథసప్తమి రోజు స్వామివారిని దర్శించుకుంటే సమస్త చీడపీడలు తొలగిపోతాయని, దీర్ఘకాలిక రోగాల నుంచి విముక్తి పొందుతామని ఆయురారోగ్యాలు పెంపొందుతాయని భక్తులు విశ్వాసం. భక్తుల రద్దీని దృష్ట్యా దేవాలయ అభివృద్ధి మండలి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## సీనియర్ ఓటర్ కు సన్మానం




**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 25:** 16 వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సీనియర్ ఓటరును తహసీల్దార్ జె వి ఆర్ రమేష్ సన్మానించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధ ఓటర్నీ సన్మానించినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎల్. నాగేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్, వి ఆర్ ఓ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటే వజ్రాయుధం




**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 25 :** ప్రజాస్వామ్యానికి ఓటే వజ్రాయుధమని, ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం ఏడవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి జి. చంద్రమౌళీశ్వరి అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జడ్జి చంద్రమౌళీశ్వరి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ప్రతీ ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు వయస్సు పూర్తి అయిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని చేసుకొని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కుకు ఉన్న విలువను ఓటర్లు తెలుసుకొని వారి అమూల్యమైన హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు జడ్జి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అలాగే సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించి, కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న యువ ఓటర్లకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో కె.వి. మాధవరావు, తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, డీటీ ఎం.వి.వి. భానుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ దేవస్థానంలో అన్నదానం

**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 25 :** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం వారం వారం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు. అలాగే భవిష్యత్తులో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ రమణ, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశ చరిత్ర లో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమైనది.





ఆర్యవైశ్య మండల నూతన కార్యవర్గం ఎన్నిక.

**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 25:** భారతదేశ చరిత్రలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమైనది అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ కీలకపాత్ర వహించారనేది అందరికీ తెలిసిన విషయమే అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణలో పొట్టి శ్రీరాములు ఇలా ఎంతోమంది తమ జీవితాలను త్యాగం చేసిన వారిలో ఆర్యవైశ్యులు ఉన్నారన్నారు.

ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణ, కాకినాడ జిల్లా అధ్యక్షులు పులవర్తి కుమార్, ఉభయ గోదావరి జిల్లాల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గొల్లపూడి త్రిమూర్తులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా ఎంపికైన వాగు రాజేష్ సేవలను ప్రశంసించారు. అలాగే స్థానికంగా అసంపూర్ణంగా ఉన్న ఆర్యవైశ్య కళ్యాణ మండపాన్ని పునర్ నిర్మించేందుకు ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని ఎమ్మెల్యేని కోరారు. కాగా ఆమె దీనిపై స్పందిస్తూ శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా రాతికింద సతీష్, కోశాధికారిగా పులవర్తి శ్రీనివాస్ లు ఎంపికయ్యారు వీరిని రాష్ట్ర అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కౌన్సిలర్లు అలమండ చలమయ్య,బొదిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, మండల ఉపాధ్యక్షులు చిక్కాల రాజ్యలక్ష్మి, ఆర్యవైశ్య పెద్దలు ఊర కృష్ణ, వాగు గున్నం రాజు,దేవకి రాంబాబు,పూర నానాజీ, అనంతపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి -ఎమ్మెల్సీ కుడుపూడి

**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి ,25,:** మాచవరం కామయ్యకోడు మంచినీటి చెరువు స్థానిక ప్రజలకు పాలిటిగా శాపంగా మారిందని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు అన్నారు. ఇప్పటికే గతంలో ఇద్దరు మరణించారని. రూరల్ వాటర్ డెవలప్మెంట్ సప్లై అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయని ఆయన అన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ త్వరలో తాను నేషనల్ హ్యూమన్ రైట్స్ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని అన్నారు. బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున



నష్టపరిహారం ఇవ్వాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. బాదిత కుటుంబాన్ని పరామర్శించిన మనోధైర్యం కల్పించారు.

## నలుగురి ప్రాణాలు కాపాడిన ఆంబోతుకు వైద్యం చేయించిన ఆజాద్ ఫౌండేషన్...



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 25:** ఎర్రవంతెన దిగువన ఓ కారు అతివేగంగా వచ్చి రోడ్డు పక్కన ఉన్న ఆంబోతును ఢీకొట్టి, అనంతరం గోడను ఢీకొంది. ఆ సమయంలో అక్కడ ఆంబోతు లేకపోయి ఉంటే, అక్కడున్న నలుగురు వ్యక్తులు తీవ్ర ప్రమాదానికి గురయ్యే అవకాశముందని స్థానికులు తెలిపారు. అదే ఘటనలో ఆ కారు పక్కగా వెళ్తున్న ఒక మోటార్ సైకిల్‌ను కూడా ఢీకొనడంతో, ఆ వ్యక్తి గాయపడగా వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. ప్రమాదంలో ఆంబోతు కాలికి తీవ్ర గాయం కావడంతో నడవలేని స్థితిలో పడింది. విషయం తెలుసుకున్న స్థానిక వ్యాపారస్తులు ఆంబోతుకు ఆహారం, నీరు అందిస్తూ, ఈ విషయాన్ని ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షులు ఆజాద్ నాగ సుధ కొండ తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఆయన స్పందించి వెటర్నరీ సిబ్బందిని సంప్రదించి, ఆంబోతుకు తక్షణమే వైద్యం చేయించారు. ఈ వైద్య కార్యక్రమంలో ఆజాద్ నాగ సుధ కొండ, చిక్కం సుధాకర్, మట్టపర్తి లోక్ నాథ్, మధు ప్రకాశ్ ,పప్పోపుల తనేష్, వెటర్నరీ సిబ్బంది రాయుడు శివతేజ, రాపాక జస్వంత్ పాల్గొని చికిత్స అందించారు.

## నీలాద్రి రావు పేట లో భారీ అన్నదానం





**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 25:** మండల పరిధి నీలాద్రి రావు పేట 16 నెంబర్ జాతీయ రహదారిపై అనుకుని వేంచేసియున్న శ్రీ విజయ దుర్గమ్మ వారి ఆలయ వద్ద 40వ వార్షికోత్సవం పురస్కరించుకుని సగరుల ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ మేతర భక్తులు, జాతీయ రహదారిపై వెళ్లే వాహన చోదకులు అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా సంక్రాంతి పురస్కరించుకుని అమ్మవారి జాతర మహోత్సవం ప్రారంభించడం జరుగుతుందని దానిలో భాగంగా అన్నదాన కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అన్నారు.

## శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం





**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 25:** శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు సమితి అధ్యక్షుడు ఆదిత్య యూనివర్సిటీ క్యాషియర్ మరియు పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో చాన్సలర్ డా ఎం శ్రీ నివాస రెడ్డి హాజరై ప్రారంభించారు. ఆదివారం కావడంతో ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుసుకునేందుకు బారులుతీరారు. సమితి ఆధ్వర్యంలో సుమారు 5000 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు పి. గంగాధర్ రావు, పున్నం నాగేశ్వరావు, జొన్నలగడ్డ పవన్, కునిరెడ్డి శ్రీనివాస్, పప్పుల శ్రీనివాస్, అర్జున్, వి. పల్లారావు, నాగార్జున,బంగారయ్య, తోటకూర దుర్గా లక్ష్మి,పి.నాగదేవి, పున్నం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పెద్దాపురం స్టేషన్ ఆఫీసర్ మౌనిక ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు పర్యవేక్షించారు.

# వైకాపా అధ్యక్షులు జగ్గిరెడ్డిపై టిడిపి అధ్యక్షులు గుత్తుల ఆగ్రహం



**అమలాపురం/అంబాజీపేట,పెన్ పవర్, జనవరి 25:**అమలాపురంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు నివాసంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి వైఎస్సార్సీపీ తీరుపై నిప్పులు చెరిగారు. అధికార దుర్వినియోగం గురించి జగ్గిరెడ్డి నీవు మాట్లాడుతున్నావా? అంటూ గుత్తుల సాయి ప్రశ్నించారు. గత ఐదేళ్ల పాలనలో పోలీసులను అడ్డం పెట్టుకుని టీడీపీ కార్యకర్తలను వేధించిన చరిత్ర మీది కాదా అని నిలదీశారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అత్యంత అద్భుతంగా నిర్వహించారని, అది చూడలేకనే బొమ్మి ఇజ్రాయల్ వంటి వారు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మీ నాయకులు ఏనాడైనా ప్రజల కోసం ఇలాంటి ఉత్సవాలు చేశారా అని ప్రశ్నించారు.నిబంధనల పాలన: ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చట్టప్రకారం పని చేస్తోందని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటే వాటిని అక్రమ కేసులు అనడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు జగ్గిరెడ్డికి లేదని, కూటమి ప్రభుత్వంలోనే కోనసీమకు నిధులు, తగిన గుర్తింపు దక్కుతు న్నాయని స్పష్టం చేశారు. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులుయాళ్ళ దొరబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, చెల్లి అశోక్,తాడి నరసింహారావు, వాసంశెట్టి చినబాబు, మోకా సుబ్బారావు, తిక్కిరెడ్డి నేతాజీ, సుదా చిన్నా, చిల్లా పురుషోత్తం, బోనం సత్తిబాబు, ఏడిద శ్రీను,అబ్బిరెడ్డి చంటి, బొర్రా చిట్టిబాబు, చిక్కాల రాంబాబు, కొప్పుల నాగ మానస, తిక్కా ప్రసాద్, మద్దాల నాగ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తాం - ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే ఆనందరావు భరోసా



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 25:**ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా ఎమ్మెల్యే ఆనందరావు హౌసింగ్ బోర్డు కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ ప్రజా దర్బార్‌లో ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలపై మొత్తం 96 అర్జీలను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. వీటిలో ప్రధానంగా పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరు. డ్రైనేజీ, తాగునీటి సమస్యలు, ఇళ్ల స్థలాలు మరియు హౌసింగ్ సమస్యలు, విద్యుత్, మౌలిక సదుపాయాల కల్పనపై ఇందుపల్లిలో నూతనంగా నిర్మించే 216-ఈ హైవే వల్ల ఇందుపల్లి గ్రామంలో చాలా మంది ఇల్లు కోల్పోతున్నారని హైవే రూటు మార్చవలసిందిగా పలు అర్జీలు ఎమ్మెల్యే కు సమర్పించారు.. ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే ఆనందరావు, ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే మా కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత. అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులకు పంపి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేరుగా వచ్చి నన్ను కలవవచ్చు అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బెంచ్ ప్రెస్ పోటీల్లో ఆశెట్టి ఆదిబాబు గోల్డ్ మెడల్



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 25:**అమలాపురం సర్కులర్ బజార్‌లో జరిగిన ఉభయ గోదావరి జిల్లాల బెంచ్ ప్రెస్ పోటీల్లో యువ తాత, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు గోల్డ్ మెడల్ సాధించారు. 105 కేజీల విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని తన ప్రతిభను చాటారు.

విభాగం: 105 కేజీల బెంచ్ ప్రెస్.

బహుమతి: క్రీడాకారుల మధ్య గట్టి పోటీని ఎదుర్కొని సాధించిన బంగారు పతకం ప్రజాలకు సేవా చేయడం స్ఫూర్తి గా రాజకీయాల్లో చురుగ్గా ఉంటూనే, క్రీడల్లోనూ రాణించి శారీరక దృఢత్వంపై అవగాహన కల్పించడమే ధ్యేయం మని ఆదిబాబు అన్నారు.

## అపూర్వ సమ్మేళనకు పూర్వ విద్యార్థులు కార్యాచరణపై ప్రణాళిక.



**కిర్లంపూడి, పెన్ పవర్,జనవరి 25:** మండల కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళన కార్యక్రమానికి కార్యాచరణపై స్థానిక పాఠశాలలో ముందుగా సమావేశం నిర్వహించారు. 1985 -86 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ ఏడాది 40 సంవత్సరాలు పూర్తి కావస్తుండడంతో ఫిబ్రవరి 8 వ తారీఖున వారు చదువుకున్న పాఠశాలలో అపూర్వ సమ్మేళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అపూర్వ సమ్మేళ కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి వచ్చే చిన్ననాటి స్నేహితులకు అపూర్వ స్వాగతం పలకడమే కాకుండా, ఉదయం అల్పాహారంతో పాటు, మధ్యాహ్నం విందు, సాయంత్రం స్నాక్స్, గిఫ్ట్ వంటి అంశాలపై చర్చించారు. ఈ అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు, అందుబాటులో ఉన్న పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఐ సి బుజ్జి,గోడేశేఖర్,గొడే మాణిక్యాలరావు, సేనాపతి కన్నబాబు, గొంప రామకృష్ణ,గంటా రామకృష్ణ, గుద్దాటి ఆనందరావు, బళ్ళ చంద్ర మోహన్,దొడ్డి పైడిరాజు,ఉడతా అప్పారావు పువ్వల స్వామి, కిల్లంపల్లి గున్నబాబు, అడబాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లిలో వైభవంగా రథసప్తమి వేడుకలు





**వాడపల్లి, పెన్ పవర్ జనవరి 25:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఉత్సవాలు వైభవంగా జరిగాయి.

ఉదయం స్వామి వారికి సూర్య నమస్కారాలు ఘనంగా నిర్వహించిన అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు సూర్యప్రభ వాహనంపై ఆలయ మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి ఊరేగింపు సమయంలో ఆలయ పరిసరాలు భక్తుల గోవింద నామస్మరణలు,జయజయధ్వానాలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే ఆలయ ధర్మకర్తలు చెల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, పెండ్యాల భవాని, చలుమూరు రాంబాబు, గంగవరపు పద్మావతి, వాడపల్లి సుందర శేషావతారం, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది ఉత్సవాల్లో పాల్గొన్నారు. రథసప్తమి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు తరలివచ్చి స్వామి వారిని భక్తి పారవశ్యంతో దర్శించుకుని తరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

## వాడపల్లిలో శ్రీనివాస శరణాగత దీక్షలు ప్రారంభం



**వాడపల్లి, పెన్ పవర్ జనవరి 25:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మాఘశుద్ధ సప్తమి సందర్భంగా శ్రీనివాస శరణాగత దీక్షలు ఆది వారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భక్తులు గోవింద మాలధారణ చేసి భక్తిశ్రద్ధలతో దీక్షను చేపట్టారు.అర్ధ మండల దీక్షగా నేటి నుంచి వచ్చేనెల 16వ తేదీ మాఘ బహుళ చతుర్దశి వరకు ఈ దీక్ష కొనసాగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఆరోజు పూర్ణాహుతితో శ్రీనివాస శరణాగత దీక్ష పూర్తి అవుతుందని పేర్కొన్నారు.శ్రీనివాస శరణాగత దీక్షను చేపట్టిన గోవింద మాలాధారులను ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు అభినందించి, భక్తులు నియమ నిష్టలతో దీక్షను పూర్తి చేయాలని సూచించారు. ఈ దీక్షల సందర్భంగా ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణలతో భక్తి వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

## ఆత్రేయపురంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవం వేడుకలు






**ఆత్రేయపురం, పెన్ పవర్ జనవరి 25:**జనవరి 25న నిర్వహించిన 16వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆత్రేయపురం గ్రామంలో తాసిల్దార్ ఆర్.డి. రామచంద్ర మూర్తి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించగా, స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మానవహారం చేపట్టారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాలు కొనసాగాయి.

అనంతరం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు, వ్యాస రచన పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పి.ఎస్. రాజు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం. భాను, గ్రామ రెవెన్యూ అధికారులు, బిఎల్ఓలు, మహాత్మాగాంధీ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బొత్స సత్యనారాయణని కలిసిన మాజీ ఎంపి చింతా అనురాధ



**అల్లవరం, పెన్ పవర్,జనవరి25:**ఉభయ గోదావరి జిల్లాల వైయస్ఆర్సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్,ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ను అమలాపురం మాజీ ఎంపి చింతా అనురాధ ఆదివారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకం గా కలిశారు. వైయస్సార్సిపి మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన సందర్భంగా బొత్స ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు పార్టీ బలోపేతానికి మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి మరింత కృషి చేయాలని ఆయన సూచించినట్లు వెల్లడించారు

## అంతర్వేది జాతరకు ప్రత్యేక ఆర్టీసీ బస్ సర్వీసులు....

- 125 ఆర్టీసీ బస్సులు సిద్ధం....
- జిల్లా ప్రజా రవాణా అధికారి...




**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 25:**

అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్ సర్వీసులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజారావాణా అధికారి ఎం. శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 28, 29, ఫిబ్రవరి 2 తేదీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని అమలాపురం, రాజోలు, రావులపాలెం డిపోల నుండి అంతర్వేదికి సుమారు 75 ప్రత్యేక సర్వీసులు నడుపుతామన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, నర్సాపురం డిపోల నుండి అదనంగా మరో 50 ప్రత్యేక బస్సులు మొత్తంగా 125 ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని శ్రీనివాస రావు చెప్పారు. అమలాపురం డిపో నుండి అమలాపురం- అంతర్వేది, పల్లం-అంతర్వేది, రాజోలు డిపో నుండి రాజోలు, అప్పనపల్లి, సఖినేటిపల్లి మీదుగా అంతర్వేదికి, రావులపాలెం డిపో నుండి అంతర్వేదికి, భీమవరం, నర్సాపురం డిపోల నుండి అంతర్వేదికి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు ఆపరేట్ చేస్తామన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని అదనంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, కాబట్టి ప్రయాణీకులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన కోరారు. అమలాపురం నుండి అంతర్వేదికి ప్రతీ 15 నిమిషాలకు ప్రత్యేక బస్ సర్వీసులు అందుబాటులో ఉంటాయన్నారు. అదే విధంగా ఫిబ్రవరి 2వ తేదీన జరిగే స్వామివారి చక్ర స్నానం సందర్భంగా కూడా ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని జిల్లా ప్రజారావాణా అధికారి శ్రీనివాసరావు వివరించారు. ఇతర వివరాలకు అమలాపురం డిపో ఎంక్వైరీ ఫోన్ నెంబర్: 9959225550కు సంప్రదించాలన్నారు. అంతర్వేదికి వెళ్లే ప్రత్యేక బస్సుల్లో గల పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ ల్లో ప్రయాణించే మహిళలకు స్త్రీ శక్తి పథకం వర్తిస్తుం దన్నారు. ఈనెల 27 నుండి ఫిబ్రవరి 2 వరకు పశ్చిమ గోదావరి జిల్లా నుంచి వచ్చే 50 ప్రత్యేక బస్సులను చించినాడ వంతెన మీదుగా వెళ్ళుటకు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అనుమతి ఇచ్చారని చెప్పారు.

## ఓటరు దినోత్సవం అవగాహన ర్యాలీ



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 25:**ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికల్లో పాలకులను ప్రజలే స్వయంగా ఎన్నుకునే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందని

కాట్రేనికోన తహసిల్దార్ రవి కిరణ్ పేర్కొన్నారు,కాట్రేనికోన జడ్పీ హైస్కూల్ ఆదివారం ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన, సైకిల్ ర్యాలీ,ముగ్గుల పోటీలను నిర్వహించారు,ఈ సందర్భంగా మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు మాట్లాడుతూ ఓటుహక్కుతో నచ్చిన వారిని ప్రజాప్రతినిధులను చేసే శక్తిని కల్పించారు.ఎంతో విలువైన ఓటుహక్కును అందరికీ కల్పించేందుకు ప్రతిఏటా కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతూ వస్తుందన్నారు,జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున కొత్తగా నమోదు చేసుకున్న యువతీ యువకులకు కొత్త ఎఫిక్ కార్డులను అందజేయన్నారు.ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు వేసిన సీనియర్ సిటిజన్స్‌ను శాలువ కప్పి సత్కారం చేశారు,విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సైకిల్ ర్యాలీలతో పాటు వ్యాసరచన,వక్తృత్వ పోటీలను నిర్వహించి బహుమతులను అంద జేసారు ఈ కార్యక్రమంలో నాయకులు కొలాటి సత్యం,విత్తనాల బుజ్జి,వాసంశెట్టి రాజేశ్వర రావు, మోకా బాల ప్రసాద్,మోకా అప్పాజీ,జంగా శ్రీనివాస్ సానబోయిన వెంకటేశ్వర రావు,పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# అక్రమ మద్యం మాఫియా డాన్ జోగు రమేష్

- మంత్రి సుభాష్ తీవ్ర విమర్శలు
- మంత్రి లోకేష్ కాదు అధికారులు
- 'దోచుకోడ దాచుకో ఇదే వైసీపీ నినాదం"



**రామచంద్రపురం పెన్ పవర్ జనవరి 25:**
అక్రమ మద్యం తయారీ చేసి కూటమి ప్రభుత్వంపై అస్థిరత సృష్టించేందుకు మాజీ మంత్రి జోగు రమేష్ చేసిన కుట్ర తిరిగి ఆయనకే చుట్టుకుని జైలుపాలయ్యారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రంగా విమర్శించారు.ఆదివారం సాయంత్రం రామచంద్రపురంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ హయాంలో అమలైన లిక్కర్ విధానం ప్రజల సంక్షేమం కోసం కాదని, అది దోపిడీ విధానం, కమిషన్ రాజ్యం, మాఫియా వ్యవస్థగా మారిందని సుభాష్ ఆరోపించారు. అక్రమ మద్యం కేసులో జైలుకు వెళ్లిన వ్యక్తి, జైలు సౌకర్యాలపై ఫైవ్ స్టార్ హోటల్ పోలికలు చేస్తూ మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. జోగు రమేష్‌ను జైలుకు పంపింది అధికారులు అని,దీనికి సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్‌లకు ఏమాత్రం సంబంధం లేదని ప్రశ్నించారు. దేవాలయంలో ప్రమాణం చేయాలని సీఎంను పిలవడం రాజకీయ నాటకమేనని వ్యాఖ్యానించారు. అప్పుడు మంత్రి పదవి కోసం, జగన్ దృష్టిలో పడేందుకు జోగు రమేష్ చేసిన అక్రమాలు ప్రజలకు తెలుసన్నారు. గుంటూరులో అమర్నాథ్ అనే బీసీ యువకుడు మృతి చెందినప్పుడు ఏమయ్యారని, ఇప్పుడు కులం గుర్తొచ్చిందా అని ప్రశ్నించారు.తక్కువ ధర మద్యం పేరిట నాణ్యతలేని లిక్కర్‌ను ప్రజలపై రుద్దుతూ, మరోవైపు వైసీపీ నేతలు కోట్లకు పడగలెత్తారని మండిపడ్డారు. లిక్కర్ స్కాం గురించి మాట్లాడే నైతిక హక్కు జోగు రమేష్‌కు లేదని స్పష్టం చేశారు.వైసీపీ పాలనలో జరిగిన ప్రతి అవినీతిని కప్పిపుచ్చడంలో జోగు రమేష్ ముందుండేవారని ఆరోపించారు."ఇల్లు కాల్చేవాడు దీపం పట్టుకుని న్యాయం మాట్లాడితే ఎలా?" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.వైసీపీ అంటేనే అవినీతి బ్రాండ్వైసీపీ అంటే స్కాంల పుట్ట, అవినీతి బ్రాండ్‌గా మారిందని మంత్రి అన్నారు.లిక్కర్ స్కాం మాత్రమే కాకుండా ఇసుక, భూములు, గనులు, మద్యం, అగ్రిగోల్డ్ భూముల వ్యవహారాల్లోనూ భారీ అవకతవకలు జరిగాయని ఆరోపించారు.దేవుని పేరుతో కూడా రాజకీయాలు చేస్తూ జోగు రమేష్ మాట్లాడుతున్నారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతికి నో ఛాన్స్, అక్రమాలకు నో మాఫీ అన్న విధానంతో ముందుకెళ్తోందని స్పష్టం చేశారు.వైసీపీ పాలనలో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలుగులోకి తీస్తామని హెచ్చరించారు.పాపం పండితే శిక్ష తప్పదని,చట్టం తన పని తాను చేసుకుంటుందని అన్నారు.రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తుతో చెలగాటమాడిన నేతలు చట్టం ముందు తప్పక తలవంచక తప్పదని హెచ్చరించారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## నేర రహిత సమాజమే లక్ష్యంగా పల్లె నిద్ర కార్యక్రమం.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, జనవరి 25**:నేర రహిత సమాజమే లక్ష్యంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రత్తిపాడు ఎస్ఐ, లక్ష్మీకాంతం తెలిపారు. ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు.కాకినాడ జిల్లా ఎస్పీ, జి బిందు మాధవ్ ఉత్తర్వుల ప్రకారం,పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, ప్రత్తిపాడు సిఐ బిఎస్ అప్పారావు ఆదేశాల మేరకు
నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై ఎస్ లక్ష్మికాంతం ప్రజలకు కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు.మహిళలు,పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, ముఖ్యంగా ఫోక్సో చట్టం గురించి వివరించారు.బాల్య వివాహాలు నేరమని వాటిని అడ్డుకోవడంలో గ్రామస్తులు సహకరించాలని సూచించారు.సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.యువత డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.రోడ్డు భద్రత హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు.
పోలీసు-ప్రజల మధ్య నమ్మకం పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఎస్సై ఎస్ లక్ష్మికాంతం తెలిపారు.

## గొల్లపాలెంలో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కాజులూరు పెన్ పవర్, జనవరి 25:**
గొల్లపాలెం గ్రామంలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై గొల్లపాలెం పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం.25/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారాలు ఇలా ఉన్నాయి. ఉండూరు గ్రామానికి చెందిన మాలక లెనిన్ (34) ప్రస్తుతం కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలోని సాయిబాబా ఆలయం సమీపంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు.అతడు మద్యానికి అలవాటుపడి కుటుంబ సంక్షేమాన్నిపట్టించుకోకపోవడంతో తరచూ ఇంటి సభ్యుల వద్ద డబ్బులు అడుగుతూ ఉండేవాడని,గతంలో రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించినట్టు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా లెనిన్ భార్య ఉపాధి కోసం కువైట్ వెళ్లినట్లు తెలిపారు. సుమారు 15 రోజుల క్రితం అతని తల్లి మాలక మాధవ లక్ష్మి అతనితో కలిసి గొల్లపాలెం గ్రామంలోని అద్దె ఇంటికి వచ్చి ఉంటున్నారు.శనివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో లెనిన్ మద్యం మత్తులో ఇంటికి వచ్చి డబ్బులు అడిగాడని, తల్లి నిరాకరించడంతో బెడ్‌రూమ్‌లోకి వెళ్లి తలుపు లోపల నుంచి వేసుకుని సీలింగ్ ఫ్యాన్‌కు టవల్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.దీనిని గమనించిన తల్లి, మనవడు తలుపు పగులగొట్టి లోపలికి వెళ్లగా అప్పటికే లెనిన్ మృతి చెందినట్లు తెలిసింది. వెంటనే ఆమె పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# విశాఖ టీడీపీకి పట్టుకొమ్మ



ఘనంగా టీడీపీ పార్లమెంట్ కార్యవర్గ ప్రమాణస్వీకారం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 25** :విశాఖ నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో టీడీపీ పార్లమెంట్ కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడిగా చోడే వెంకట పట్టాభిరామ్, ప్రధాన కార్యద ర్శిగా లోడగల కృష్ణతో పాటు ఇతర నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై న ఇంచార్జి మంత్రి డోలా బాల వీరాంజనే యులు మాట్లాడుతూ, "విశాఖ తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మ. ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలోనే అతిపెద్ద మెజారిటీలతో విశాఖ ఒక చారిత్రక రికార్డు సృష్టించింది" అని అన్నారు.
201419 టీడీపీ ప్రభుత్వ కాలంలో విశాఖను అభివృద్ధి పథంలో నడిపామని, 201924 వైసీపీ పాలనలో నగరాన్ని నాశనం చేశారని విమర్శించారు. పోలవరం నీటిని అనకాపల్లి వరకు తీసుకొచ్చిన ఘనత టీడీపీదేనని తెలి పారు. వైసీపీ నాయకులు భూకబ్జాలు, అవినీ తితో ప్రజలను ఐదేళ్లు ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. చివరకు ప్రజలు ఆ పాలనను భరించలేక ఇంటికి పంపించారని అన్నారు.
వైసీపీ హయాంలో చంద్రబాబు నాయుడిని విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో ఇబ్బందులకు గురిచే యడం, పవన్ కళ్యాణ్‌ను హోటల్‌లో అడ్డు కోవడం వంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని పేర్కొన్నారు. లోకేష్ రాజ్యాంగ గ్రంథాన్ని చేతిలో పట్టుకుని పాద యాత్ర చేసి రాజ్యాంగ విలువలను కాపాడారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, "విశాఖ టీడీపీ అంటే ఒక గొప్ప స్ఫూర్తి. పార్టీ కార్యకర్తల త్యాగాల వల్లే ఈ స్థాయిలో ఉన్నాం. కార్యకర్త లను ఎప్పటికీ మరవకూడదు" అని అన్నారు.
శాసనమండలి ప్రభుత్వ విప్ పీవీజీఆర్ నాయుడు గణబాబు మాట్లాడుతూ, వైసీపీ పాలనలో అప్పులేని మంగళవారం, అరెస్ట్ లేని శుక్రవారం, కబ్జా లేని స్థలం, బాధలేని మనిషి లేదని విమర్శించారు. వైసీపీ నేత పాదయాత్ర చేస్తే గుంతలు లేని రోడ్లు కూడా కనిపిస్తాయని ఎద్దేవా చేశారు.టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరామ్ మాట్లాడుతూ, విశాఖ ప్రజలు టీడీపీకి అద్భుతమైన మెజారిటీలు ఇచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు నాయుడు, లోకేష్‌కు విశాఖపై ప్రత్యేక ప్రేమ ఉందని అన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ మాట్లాడుతూ, కార్య కర్తల సంక్షేమానికి కట్టుబడి పనిచేసే పార్టీ టీడీపీ అని, సామాన్యులు, వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయ ణమూర్తి, శాసనమండలి సభ్యులు డా. వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, పీ.వి. విష్ణుకుమార్ రాజు, విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎన్టీఆర్ వైద్య సేవల చైర్మన్ సీతం రాజు సుధాకర్, వివిధ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించండి...!

గిరిజనులకు, మోటార్ యూనియన్ కు పోలీస్ శాఖ సూచన



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 25 :** తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని గిరిజనులకు,మోటార్ యూనియన్ నేతలకు, కొయ్యూరు సీఐ శ్రీనివాస్ ఎస్ ఐ కిషోర్ వర్మ సూచించారు. ఆదివారం వారపు సంతలో చుట్టుపక్కల నుంచి వచ్చే గిరిజనులకు అలాగే మోటార్ యూనియన్ నేతలకు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంతో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా వారికి అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రమాదకరమని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని ఈ సందర్భంగా తెలియపరచారు.

## మా గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించండి.

**గుమ్మలక్ష్మీపురం జనవరి 25.పెన్ పవర్.**మా గ్రామానికి తారురోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం అందించిన గ్రామస్తులు.కురుపాం మండలం పెదగొత్తిలి పంచాయతీకి చెందిన నాగరకుంటుంబాయి గ్రామస్తులు ఆదివారం నాడు గుమ్మలక్ష్మీపురంలో ఉన్న కురుపాం ఎమ్మెల్యే & ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి క్యాంపు కార్యాలయంలో తమ గ్రామానికి తారురోడ్డు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేశారు.గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల తాము ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడి ఉన్నామని నిత్యవసర వస్తువులు తెచ్చుకునేందుకు ఇబ్బందిగా ఉంటుందని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన సందర్భాలలో అంబులెన్సులు గ్రామానికి చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో నాగర గ్రామం నుండి నాగరకుంటుంబాయి గ్రామం వరకు సుమారు 2 కిలోమీటర్ల తారురోడ్డు నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎమ్మెల్యే ను కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే సమస్యను పరిశీలించి, రహదారి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## చొప్పెల్ల కాలనీకి నూతన విద్యుత్ వెలుగులు

ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 25;**గడచిన మూడేళ్లుగా విద్యుత్ సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మండలంలోని చొప్పెల్ల కాలనీవాసులకు నూతన విద్యుత్ స్తంభాలతో పాటు ట్రాన్స్ఫార్మర్, లైన్లు ఏర్పాటుతో విద్యుత్ వెలుగులు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ముందుగా ఆయన, ట్రాన్స్కో ఏడిఈ శ్రీధర్ తో కలిసి నూతన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో తన దృష్టి కి ట్రాన్స్కో అధికారి శ్రీధర్ లకు స్థానిక కూటమి నాయకులు ఈ సమస్యను పలుమార్లు తీసుకొని రావడం జరిగిందన్నారు. దీనిపై మేమంతా ఏకకాలంలో స్పందించి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించడంతోపాటు కాలనీలో కొత్తగా ట్రాన్స్ఫార్మర్ను మంజూరు చేయడం జరిగిందన్నారు. కాలనీకి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడంలో విశేష కృషి చేసిన ఎమ్మెల్యే సత్యానందరావుకు, డిప్యూటీ ఇంజనీర్ శ్రీధర్ను కాలనీ వాసులు, నాయకులు అభినందించారు. అనంతరం సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు.సోలార్ యూనిట్ ఏర్పాటు రాయితీలు కల్పిస్తున్నట్లు వాటిని సద్వినియోగం చేసుకుని సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని ఎడిఈ శ్రీధర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య, డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, ఎంపీడీవో ఏ.రాజు, ఎలక్ట్రికల్ ఏఈ దుర్గాప్రసాద్, కార్యదర్శి అయ్యన్న, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెనుమాక కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 25;**
మండలంలోని మడికి శివారు చిలకలపాడుకు చెందిన టీడీపీ సీనియర్ నేత పెనుమాక సూరిబాబు సోదరుడు సుబ్రమణ్యం ఇటీవల మృతి చెందగా ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. ఇందులో నేత సూరిబాబు తో పాటు కుమారుడు నరేష్, సుబ్రమణ్యం అల్లుడు మల్లిపూడి దొరబాబు, మరో సోదరుడు పెనుమాక రాంబాబు లను ఎమ్మెల్యే బండారు పరామర్శించి మృతికి సంబంధించి వివరాలను తెలుసుకుని ఓదార్చారు. అలాగే సుబ్రమణ్యం చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్, కూటమి నేతలు కొత్తపల్లి కృష్ణ, కొత్తపల్లి నగేష్, సత్తినేటి వెంకన్న, మల్యాల రాజేష్, కొల్లి రామకృష్ణ, దూలం పెద్ద, గిరీష్, శ్యామె లు, పాలూరి నాగేశ్వరావు, పాలూరి జగదీష్, చెల్లబోయిన శ్రీనివాస్, పిల్లి రాంబాబు, పాలూరి సుబ్బరాజు, పట్టాభి, అడ్డాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## 4000 కేజీలు నల్ల బెల్లం స్వాధీనం ఒక వ్యక్తి అరెస్ట్.

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, జనవరి 25:**



4000 కేజీల నల్ల బెల్లం స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ప్రత్తిపాడు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శివప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం కాకినాడ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి ఆదేశాల ప్రకారం స్థానిక ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ ప్రత్తిపాడు పరిధిలోగల ప్రత్తిపాడు జాతీయ రహదారి16 వద్ద తెల్లవారుజామున రూట్ వాచ్ నిర్వహించగా జైపూర్ నుండి ఏలేశ్వరం వెళ్లే అశోక్ లైలాండ్ వ్యాన్ ఎపి 39 యుయు 7666 నెంబర్ గల వాహనాన్ని తనిఖీ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న 4000 కేజీలు నల్లబెల్లాలని స్వాధీనం చేసుకుని, పెద్దాపురం మండలం చదలాడ గ్రామానికి చెందిన నున్న ప్రసాద్ అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమైండ్ కు పంపడం జరిగిందని ప్రత్తిపాడు స్థానిక ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. శివ ప్రసాద్ తెలిపినారు.ఈ దాడుల్లో ప్రత్తిపాడు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ పున్నం వంశీ రామ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యకుమార్ యాదవ్ ఫామ్ పై రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు

- టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై రోహిత్ శర్మ ప్రశంసలు
- సూర్య ఒక పెద్ద ఆటగాడని, అతని ఫామ్ జట్టుకు ఎంతో ముఖ్యమని వ్యాఖ్య
- అతడి అనూహ్య షాట్లు బౌలర్లపై తీవ్ర ఒత్తిడి పెంచుతాయన్న రోహిత్
- ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలిని కూడా మెచ్చుకున్న హిట్ మ్యాన్
- ప్రపంచకప్ ఒత్తిడిని తట్టుకునే సత్తా జట్టుకు ఉందని ధీమా



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తిరిగి ఫామ్‌లోకి రావడంపై హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ప్రశంసలు కురిపించాడు. సూర్య ఒక 'బిగ్ ప్లేయర్' అని, అతని ఫామ్ జట్టుకు ఎంతో మేలు చేస్తుందని అన్నాడు. స్వదేశంలో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు ముందు సూర్య లయ అందుకోవడం జట్టుకు చాలా కీలకమని అభిప్రాయపడ్డాడు. జియోహాట్‌స్టార్‌తో మాట్లాడుతూ రోహిత్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "సూర్య లాంటి కీలక ఆటగాడు ఫామ్‌లో లేకపోతే జట్టు బ్యాటింగ్ లైనప్ బలహీనపడుతుంది. అతను నిలకడగా రాణించే ఆటగాడు. సూర్య తన అసాధారణ షాట్లతో ప్రత్యర్థి బౌలర్ల ప్రణాళికలను దెబ్బతీస్తాడు. బంతిని ఊహించని ప్రదేశాలకు తరలిస్తూ ఒత్తిడి పెంచుతాడు. అలాంటి ఆటగాడు ఫామ్‌లో ఉంటే జట్టు మొత్తం ఆత్మవిశ్వాసంతో ఉంటుంది" అని వివరించాడు. ఇటీవలే న్యూజిలాండ్‌పై జరిగిన మ్యాచ్‌లో సూర్య 82 పరుగులతో అజేయంగా నిలిచి, దాదాపు 23 ఇన్నింగ్స్‌ల తర్వాత అర్ధశతకం నమోదు చేసిన విషయం తెలిసిందే. సూర్యకుమార్‌కు ఆటపై మంచి అవగాహన ఉందని రోహిత్ తెలిపాడు. "ఐపీఎల్‌లో మేమిద్దరం కలిసి చాలా మ్యాచ్‌లు ఆడాం. ఆటలోని పరిస్థితులపై అతని స్పందన చాలా స్పష్టంగా ఉంటుంది. జట్టులోని ఆటగాళ్ల నుంచి అత్యుత్తమ ప్రదర్శన ఎలా రాబట్టాలో అతనికి బాగా తెలుసు" అని అన్నాడు. ఇదే సమయంలో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్‌ను కూడా రోహిత్ మెచ్చుకున్నాడు. "అభిషేక్ కేవలం దూకుడుగా ఆడటమే కాదు, చాలా తెలివిగా బ్యాటింగ్ చేస్తున్నాడు. పవర్‌ప్లేలో అతను ఇచ్చే మెరుపు ఆరంభాలు జట్టుకు సగం పని పూర్తి చేస్తాయి. బౌలర్లను ఎదుర్కోవడానికి అతను నెట్స్‌లో చాలా కష్టపడతాడు" అని రోహిత్ పేర్కొన్నాడు. ప్రపంచకప్‌లో ఒత్తిడితో కూడిన క్షణాలు ఎదురైనా, వాటిని తట్టుకుని నిలబడే సత్తా భారత ఆటగాళ్లకు ఉందని ధీమా వ్యక్తం చేశాడు.

# సంజూకి డేంజర్ బెల్స్... రేసులోకి దూసుకొచ్చిన ఇషాన్ కిషన్!

- ఇషాన్ కిషన్ మెరుపు ఇన్నింగ్స్‌తో సంజూ శాంసన్ ఓపెనింగ్ స్థానంపై ఒత్తిడి
- అభిషేక్ శర్మతో కలిసి ఓపెనర్‌గా వస్తున్న సంజూ వరుసగా విఫలం
- ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ఓపెనర్
- వరల్డ్ కప్ తుది జట్టులో స్థానానికి కివీస్ సిరీస్ సంజూకి కీలకం
- శాంసన్ టెక్నిక్‌పై మాజీ క్రికెటర్ డబ్ల్యూవీ రామన్ ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్‌కు సమయం దగ్గరపడుతున్న వేళ టీమిండియాలో ఓపెనింగ్ స్థానంపై ఆసక్తికర చర్చ మొదలైంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఓపెనర్‌గా సంజూ శాంసన్ వరుసగా విఫలమవుతుండగా, మరోవైపు ఇషాన్ కిషన్ (32 బంతుల్లో 76) మెరుపు ఇన్నింగ్స్‌తో తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు. దీంతో అభిషేక్ శర్మకు జోడీగా ఎవరిని బరిలోకి దించాలనే దానిపై తీవ్ర చర్చ కొనసాగుతోంది. టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను పక్కనపెట్టి మరీ సంజూ శాంసన్‌కు టీమ్ మేనేజ్‌మెంట్ ఓపెనర్‌గా అవకాశాలు ఇచ్చింది. గతంలో ఐదు మ్యాచ్‌లలో మూడు సెంచరీలు సాధించిన రికార్డుతో జట్టులోకి వచ్చిన శాంసన్, తనకిచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతున్నాడు. కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లలో కేవలం 10, 6 పరుగులకే ఔటయ్యాడు. ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో అతని బలహీనత మరోసారి బయటపడింది. గతంలో ఇంగ్లండ్ సిరీస్‌లోనూ జోఫ్రా ఆర్చర్ వంటి ఫాస్ట్ బౌలర్ల చేతిలో అవుటై తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ ఓపెనర్ డబ్ల్యూవీ రామన్.. శాంసన్ బ్యాటింగ్ టెక్నిక్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "బంతి వేగానికి తగ్గట్టు బ్యాట్ స్వింగ్ వేగాన్ని సర్దుబాటు చేసుకోనంత వరకు శాంసన్ నిలకడగా రాణించలేడు. ఒక కారును అన్నిచోట్లా, అన్ని సమయాల్లో ఒకే వేగంతో నడపలేం కదా" అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశాడు.

ఇక, స్వదేశంలో జరగనున్న వరల్డ్ కప్ టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో ఉన్న భారత్‌కు ఈ సిరీస్ కీలకం. జట్టు కూర్పు దాదాపు ఖరారైనప్పటికీ, ఓపెనింగ్ స్థానంపై నెలకొన్న ఈ పోటీ తలనొప్పిగా మారింది. ఇవాళ జరిగే మూడో టీ20లో రాణించకపోతే సంజూ శాంసన్ ప్రపంచకప్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారే ప్రమాదం ఉంది.

# దెబ్బకు దిగొచ్చిన పాకిస్థాన్.. టీ20 ప్రపంచకప్‌కు జట్టు ప్రకటన

- టీ20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించిన పీసీబీ
- బహిష్కరణ ఊహాగానాలకు తెరదించుతూ టోర్నీలో పాల్గొంటున్నట్లు వెల్లడి
- సల్మాన్ అలీ అఘా సారథ్యంలో బరిలోకి దిగనున్న పాకిస్థాన్
- జట్టులోకి తిరిగి వచ్చిన బాబర్ ఆజం, షహీన్ అఫ్రిది
- పేసర్ హారీస్ రవూఫ్, వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్‌లపై వేటు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో తమ భాగస్వామ్యంపై నెలకొన్న సందిగ్ధతకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తెరదించింది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా టోర్నీని బహిష్కరిస్తుందన్న ఊహాగానాలను పక్కనపెడుతూ ఇవాళ 15 మంది సభ్యులతో కూడిన జట్టును అధికారికంగా ప్రకటించింది. సల్మాన్ అలీ అఘా సారథ్యంలో పాక్ జట్టు ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగనున్నట్లు స్పష్టం చేసింది. ఇటీవల బంగ్లాదేశ్ ఈ టోర్నీ నుంచి తప్పుకోవడంతో, ఆ దేశానికి మద్దతుగా పాకిస్థాన్ కూడా అదే బాటలో పయనిస్తుందని ప్రచారం జరిగింది. అయితే, టోర్నీ నుంచి వైదొలిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఐసీసీ హెచ్చరించిన కొద్ది గంటల్లోనే పీసీబీ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఆకిబ్ జావెద్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ మైక్ హెస్సన్ ఆధ్వర్యంలో సమతూకంతో కూడిన, దూకుడైన జట్టును ఎంపిక చేసినట్లు పీసీబీ పేర్కొంది.

**తిరిగొచ్చిన బాబర్, షహీన్.. రవూఫ్, రిజ్వాన్‌లకు షాక్**

అభిమానులకు ఊరటనిచ్చేలా స్టార్ ప్లేయర్లు బాబర్ ఆజం, షహీన్ షా అఫ్రిది తిరిగి జట్టులోకి వచ్చారు. ఇటీవలి టీ20 సిరీస్‌లకు దూరమైన ఈ ఇద్దరు సీనియర్లు జట్టుకు ఎంతో స్థిరత్వాన్ని తీసుకువస్తారని భావిస్తున్నారు. బాబర్ రాకతో బ్యాటింగ్ లైనప్ బలోపేతం కానుండగా, షహీన్, నసీమ్ షా పేస్ దళాన్ని ముందుండి నడిపించనున్నారు.

అయితే, ఈ జట్టు ఎంపికలో కొన్ని అనూహ్య నిర్ణయాలు కూడా ఉన్నాయి. స్టార్ ఫాస్ట్ బౌలర్ హారీస్ రవూఫ్‌పై సెలక్టర్లు వేటు వేశారు. 2025 ఆసియా కప్‌లో ఫామ్ కోల్పోవడం, ఫిట్‌నెస్ సమస్యల కారణంగా అతడిని పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. అలాగే, బిగ్ బాష్ లీగ్‌లో పెద్దగా రాణించని సీనియర్ వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్‌కు కూడా జట్టులో చోటు దక్కలేదు.

**పాకిస్థాన్ జట్టు:** సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖవాజా మహ్మద్ నఫాయ్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ సల్మాన్ మీర్జా, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్ (వికెట్ కీపర్), సైమ్ అయూబ్, షహీన్ షా అఫ్రిది, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ (వికెట్ కీపర్), ఉస్మాన్ తారిఖ్.



రుహానీ శర్మ అప్రయత్నమైన దయ

# టాప్ టెక్నీషియన్లు హీరోగానూ సక్సెస్ అయ్యేనా?



టెక్నీషియన్లు మ్యాకప్ వేసుకుని నటులుగా తెరంగేట్రం చేయడం కొత్తేం కాదు. చాలా కాలంగా కొనసాగుతున్నదే. తాజాగా మరికొంత మంది టెక్నీషియన్లు హీరోలగా ఎంట్రీ ఇస్తున్నారు. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను సంపాదించుకున్నరాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ -ఎల్లమ్మ-తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఎప్పటి నుంచో మనసులో నటించాలి అనే కోరిక ఉన్నా ఇంత కాలం పెదవి దాటి రాలేదు. -ఎల్లమ్మ-కు హీరో సెట్ అవ్వకపోవడంతో? అందుకోసం తానే హీరోగా మారుతున్నాడు. ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ హీరో కం మ్యూజిక్ డైరెక్టర్ గా పని చేస్తున్నాడు. ఇందులో డప్పు కళాకారుడిగా కనిపించనున్నాడు. అలాగే పాన్ ఇండియా డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా నటుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. -డీసీ- సినిమాతో హీరోగా తెరంగేట్రం చేస్తున్నాడు. సినిమాలో ఆయనకు జోడీగా వామిగా గబ్బి నటిస్తోంది. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ఈ సినిమా తర్వాత లోకేష్ నటుడిగా కొన సాగుతుడా? లేదా? అన్నది చూడాలి. అలాగే మాలీవుడ్ డైరెక్టర్ అభిషన్ జీవింత్ -విత్ లవ్- తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఇందులో అనస్వర రాజన్ హీరోయిన్ గా నటిస్తోంది. మదన్ ధర్శకత్వం వహిస్తున్నాడు. వచ్చే నెలలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే టాలీవుడ్ కోరియోగ్రాఫర్ యష్ ని హీరోగా పరిచయం చేసే బాద్యత స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు తీసుకున్నారు. యశ్ హీరోగా -ఆకాశం దాటి వస్తావా- అనే చిత్రాన్ని రాజుగారు ప్రారంభించి చాలా కాలమవుతోంది. శశి కుమార్ ని డైరెక్టర్ గా ఎంచుకున్నారు. కానీ ఈ సినిమా ఏ దశలో ఉందో? తెలియదు. ప్రకటించి చాలా కాలమవుతుంది. రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. కానీ షూటింగ్ పూర్తయిందా? అసలు ఈ సినిమా ఉందా? రద్దయిందా? అన్నది కూడా క్లారిటీ లేదు. అలాగే ఫైట్ మాస్టర్ ఫీటర్ హెయిన్స్ హీరోగా ఓ సినిమా చేస్తున్నట్లు ప్రకటన వచ్చింది. కానీ ఆ సినిమా ప్రారంభమైందా? లేదా? అన్నది తెలియదు. ఈ చిత్రానికి వెట్రీ మారన్ డైరెక్టర్ గా ఫిక్స్ అయ్యారు. ప్రభుదేవా కూడా తొలుత కొరియోగ్రాఫర్ గానే పని చేసాడు. ఆ తర్వాతే నటుడిగా, దర్శకుడిగా తెరంగేట్రం చేసి సక్సెస్ అయ్యాడు. రాఘవ లారెన్స్ కూడా కొరియోగ్రాఫర్ గానే ఎంట్రీ ఇచ్చి దర్శకుడిగా, హీరోగా సక్సెస్ అయిన సంగతి తెలిసిందే.



సన్‌లైట్ ఎల్లో చీరలో ఆకాంక్ష పూరి అప్రయత్నంగా సొగసును ప్రసరిస్తుంది

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965